కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 5, జూన్ 2026 16 పేజీలు



ఎంతో ఆశతో ఎదురుచూసిన దరఖాస్తుదారులు

పెన్షన్ల మంజూరు ప్రస్తావించని ప్రభుత్వం

కొత్త పెన్షన్ల మంజూరుకు మోక్షం ఎప్పుడో

ఆవిర్భావం రోజున అందజేయని పెన్షన్లు

ఇంకెన్నాళ్లు? నిరీక్షణ

2 లో

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : కొత్తగా పెన్షన్లు మంజూ రు చేయకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు తదితరులు నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ల మంజూరుకు నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం చేసింది. దరఖాస్తుదారులు ఎంతో ఆశతో ఎదురు చూశారు. పెన్షన్లు వస్తాయని ఆశపడ్డారు. చివరికి నిరాశ చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రభుత్వము పెన్షన్ల మంజూరు ప్రస్తావన లేకపోవడంతో దరఖాస్తుదారులు నిరాశతో ఇంటి ముఖం పట్టారు. ఎందుకు ప్రభుత్వం మంజూరు చేయలేదు, అర్హులకు అందజేయలేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది.

అవినీతి నిరోధక శాఖ ఉచ్చులో

అటవీశాఖ అధికారి

అనుమతుల పేరుతో అవినీతి

ఏసీబీ అధికారులకు చిక్కిన అటవీశాఖ అధికారి గులాం మొయినుద్దీన్..

చరిత్రలో తొలిసారి ఏసీబీ వలలో కొడిమ్యాల్ అటవీశాఖ

2 లో





కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొయినుద్దీన్ పట్టుబడటం అటవీశాఖ వర్గాల్లో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం సంబంధిత అధికారి భారీగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు.



సింగరేణిపై కాంగ్రెస్ దాడి..!

2 లో

కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

సింగరేణిని ప్రభుత్వ ఏటీఎంగా మార్చారు

రూ.54 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఓవర్‌డ్రాఫ్ట్‌తో జీతాలు చెల్లించే దుస్థితి ఎందుకు?

హరీష్ రావు సమక్షంలో కార్మికుల మహాగర్జనకు పిలుపు

కాంగ్రెస్ పాలనలో సింగరేణి సంక్షోభంలోకి : కొప్పుల ఈశ్వర్



నిరీక్షణ ఇంకెన్నాళ్లు..

ఆవిర్భావం రోజున అందజేయని పెన్షన్లు
ఎంతో ఆశతో ఎదురుచూసిన దరఖాస్తుదారులు
పెన్షన్ల మంజూరు ప్రస్తావించని ప్రభుత్వం
కొత్త పెన్షన్ల మంజూరుకు మోక్షం ఎప్పుడో

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు తదితరులు నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ల మంజూరుకు నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం చేసింది. దరఖాస్తుదారులు ఎంతో ఆశతో ఎదురు చూశారు. పెన్షన్లు వస్తాయని ఆశపడ్డారు. చివరికి నిరాశ చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రభుత్వము పెన్షన్ల మంజూరు ప్రస్తావన లేకపోవడంతో దరఖాస్తుదారులు నిరాశతో ఇంటి ముఖం పట్టారు. ఎందుకు ప్రభుత్వం మంజూరు చేయలేదు, అర్హులకు అందజేయలేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క మండలంలో పరిశీలిస్తే వందల సంఖ్యలో దరఖా స్తులు వచ్చాయి. ఒక్కొక్క జిల్లాలో 20 నుంచి 30 వేల వరకు దరఖాస్తులు వివిధ రకాల పెన్షన్ల నిమిత్తం రావడంతో ప్రభుత్వము అందజేసే రెండు లక్షల పెన్షన్లు ఏ మూలకు సరిపోవు. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఒక్కొక్క గ్రామంలో పది మందికి మించి పెన్షన్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దరఖాస్తులు చూస్తే మండలాల స్థాయిలో వందల సంఖ్యలో ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం రెండు లక్షల పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. పరిస్థితులను అవగాహన చేసుకున్న ప్రభుత్వం సమస్యలు ఉత్పన్నమ వుతాయని ఉద్దేశంతో వాయిదా వేసుకున్నట్లు తెలుస్తుంది. గ్రామాల్లో ఎంతో మంది అర్హులు ఉండగా కొందరికి వచ్చి మరి కొందరికి రాకపోతే స్థానికంగా అధికార పార్టీ నాయకులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీనికి తోడు బడ్జెట్ కొరత కూడా ఉంది. పలు కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం పెన్షన్ల మంజూరు వాయిదా వేసుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా మహాలక్ష్మి పథకం కింద మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే నిమిత్తం స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని అనుకున్న ప్పటికీ అది కూడా జరగలేదు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాకపోవడంతో స్మార్ట్ కార్డుల పంపిణీ వాయిదా వేసినట్లు అధికారులు అంటున్నారు. గత ప్రభుత్వం 2022 ఆగస్టు మాసంలో చివరిసారిగా కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. నాటినుండి నేటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు కాలేదు. పెన్షన్ల కోసం ఆరాటపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగించే వారు కూడా లేకపోలేదు. పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు తదితరులకు అత్యంత అవసరం. ప్రభుత్వానికి కూడా వారి అవసరము తెలిసినప్పటికీ ఎందుకు నిలుపుదల చేసిందో దరఖాస్తుదారులకు అర్థం కాక అయోమయం లో పడ్డారు. వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా , డయాలసిస్ బాధితులకు పెన్షన్లు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు కావలసి ఉంది. ప్రజా పాలనలో కూడా దరఖాస్తులను స్వీకరించి వివరాలను ఆన్లైన్ చేశారు. ప్రజా పాలనలో కూడా అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. కొత్తగా దరఖాస్తులు చేసుకునే పరిస్థితి లేదు. కొత్త దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకునేం దుకు ఆప్షన్ కూడా ఇవ్వలేదు. గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికి మాత్రమే పెన్షన్ల మంజూరు అయ్యే అవకాశం ఉంది. ఎప్పుడు పెన్షన్లు ఇస్తాము అనే విషయమై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పెన్షన్లు ఇస్తామని విస్తృత ప్రచారం చేసిన ప్రభుత్వము ఒక్కసారిగా మౌనం దాల్చడం వెనుక ఆంతర్యం ఏమిటని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్నారు. అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తున్నారు. సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నారు. ఎకరం, రెండు ఎకరాలకు రైతు భరోసా అందజేస్తున్నారు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుకున్న వారికి బిల్లులు చెల్లించకుండా జీరో బిల్లు అవకాశం కల్పించారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. అర్హులందరికీ కొత్తగా రేషన్ కార్డులు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని, బ్రేక్ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టారు. మరెన్నో పథకాలను ప్రవేశ పెడుతూ అమ్మాయి చేస్తున్న ప్రభుత్వము కొత్త పెన్షన్లకు మాత్రం మోక్షం కలిగేలా చూడడం లేదని దరఖాస్తుదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది అర్హులైన పెన్షన్ దారులకు జీవనోపాధి కల్పించే పెన్షన్ల మంజూరు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని దరఖాస్తుదారులతోపాటు పలు పార్టీల నాయకులు కూడా తప్పుపడుతున్నారు. వృద్ధాప్యంలో ఏ పనులకు వెళ్లలేని వృద్ధులకు పెన్షన్లు అందజేస్తే ఎంతో ఆసరాగా ఉంటుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా దివ్యాంగులు కూడా ఇతర పనులకు వెళ్లలేని పరిస్థితి. దివ్యాంగులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్న ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరు చేయకపోవడంపై దివ్యాంగులు పెదవి విరుస్తున్నారు. కొత్త పెన్షన్ల మంజూరు విషయమై అంతట చర్చనీయాంశమైంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సింగరేణిపై కాంగ్రెస్ దాడి..!

కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
సింగరేణిని ప్రభుత్వ ఏటీఎంగా మార్చారు
రూ.54 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి
ఓవర్డ్రాఫ్ట్తో జీతాలు చెల్లించే దుస్థితి ఎందుకు?
హరీష్ రావు సమక్షంలో కార్మికుల మహాగర్జనకు పిలుపు
కాంగ్రెస్ పాలనలో సింగరేణి సంక్షోభంలోకి : కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల ఆస్తిగా, లక్షల కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి సంస్థ కాంగ్రెస్ పాలనలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టి, అవినీతి ఆరోపణలతో మసకబార్చారని విమర్శించారు. గురువారం గోదావరిఖనిలోని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో మిగులు నిధులు, నగదు నిల్వలతో ఉన్న సింగరేణి ప్రస్తుతం ఓవర్డ్రాఫ్ట్లపై ఆధారపడే స్థితికి చేరుకుందని అన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం సంస్థ ఆర్థిక దుస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలు విడుదల కాకపోవడం వల్లే సంస్థపై ఆర్థిక భారం పెరిగిందని ఆయన ఆరోపించారు. ఈ నిధులను వెంటనే విడుదల చేసి సంస్థను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణిని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం దానిని బలహీనపరిచే విధానాలు అవలంబిస్తోందని విమర్శించిన కొప్పుల ఈశ్వర్, ప్రైవేటు ప్రయోజనాల కోసం సంస్థను క్రమంగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నాయిని బొగ్గు బ్లాక్ వ్యవహారం నుంచి సోలార్ పవర్ ప్రాజెక్టుల వరకు అనేక నిర్ణయాలు అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు.సోలార్ ప్రాజెక్టుల టెండర్లలో అధిక వ్యయం, డిటోనేటర్ల కొనుగోళ్లలో ధరల పెంపు, పవర్ ప్రాజెక్టు పనుల్లో వ్యయభారం పెరగడం వంటి అంశాల వల్ల సింగరేణికి వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా మౌనం పాటిస్తోందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి సంస్థకు కొత్త ఊపు వచ్చిందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు, భారీ స్థాయిలో ఉద్యోగ భర్తీలు, మహిళలకు ఉద్యోగ అవకాశాల కల్పన, కార్మిక సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి చర్యలతో సంస్థ అభివృద్ధి పథంలో నడిచిందన్నారు.జూన్ 7న "సింగరేణి పరిరక్షణ సదస్సు సింగరేణి భవిష్యత్తు, కార్మికుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న గోదావరిఖనిలో భారీ సదస్సు నిర్వహించనున్నట్లు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమం ఎన్టీపీసీ శ్రీమయి ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు జరగనుందని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ హటావో – సింగరేణి బచావో నినాదంతో రూపొందించిన గోడ పోస్టర్ను ఆవిష్కరించారు. సింగరేణి పరిరక్షణ కోసం కార్మికులు, కార్మిక కుటుంబాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, కేంద్ర కోశాధికారి చెల్పూరి సతీష్, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







అవినీతి నిరోధక శాఖ ఉచ్చులో
అటవీశాఖ అధికారి

అనుమతుల పేరుతో అవినీతి
ఏసీబీ అధికారులకు చిక్కిన అటవీశాఖ అధికారి గులాం మొయినుద్దీన్..
చరిత్రలో తొలిసారి ఏసీబీ వలలో కొడిమ్యాల అటవీశాఖ

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొయినుద్దీన్ పట్టుబడటం అటవీశాఖ వర్గాల్లో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం సంబంధిత అధికారి భారీగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.1 లక్ష తీసుకున్నారని, మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలుగా తగ్గించి గురువారం మధ్యాహ్నం కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వీకరిస్తుండగా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారి ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తమ అధికారుల సమన్వయంతో పక్కా ప్రణాళికతో వల పన్ని పట్టుకున్నారు. అధికారి కూర్చున్న టేబుల్ డ్రా నుంచి రూ.80 వేల కలుషిత లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో చరిత్రలో తొలిసారి ఇలాంటి ఏసీబీ ట్రాప్ జరగడం అధికార వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, ప్రజా విశ్వాసంపై మరోసారి చర్చకు కారణమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చిన ప్రతిసారి ప్రజల్లో పనులు చేయించుకోవాలంటే లంచం తప్పదా.. అనే ప్రశ్న మళ్లీ ముందుకు వస్తోంది. ఏసీబీ అధికారులు ప్రజలకు సూచిస్తూ ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతాయని స్పష్టం చేశారు.

యువతకు ఉపాధి అవకాశాల పెంపుకు
పరిశ్రమలు అప్రెంటిస్ అవకాశాలు కల్పించాలి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

యువతకు ఉపాధి అవకాశాల పెంపుకు పరిశ్రమలు అప్రెంటిస్ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడీఓసీ కార్యాలయంలో ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు అప్రెంటిస్ అవకాశాలు కల్పించే అంశంపై పరిశ్రమలు, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు అప్రెంటిస్ నియామకానికి నాట్స్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అప్రెంటిస్ అందించడం ద్వారా వారి నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా అవసరమైన నైపుణ్యాన్ని సాధిస్తారని తెలిపారు.జెన్కో, ఏఎంఆర్ తాడిచర్ల వంటి పరిశ్రమలు విద్యార్థులకు అప్రెంటిస్ అవకాశాలు కల్పించే విషయంలో చొరవ చూపాలని, అవసరమైతే తన ద్వారా అనుమతులు కొరకు సిఫారసు చేస్తానని తెలిపారు.అన్ని పరిశ్రమలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అప్రెంటిస్ నియామకంలో భాగస్వాములు కావాలని, యువత ఉపాధి అవకాశాల పెంపులో సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి సిద్ధార్థ రెడ్డి, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ టెక్నీషియనే మాస్టర్ మైండ్.. టిఫైబర్ పరికరాల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

4.52 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

జగిత్యాలరూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పరిధిలో గత కొంతకాలంగా గ్రామపంచాయతీ భవనాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న టిఫైబర్ పరికరాల వరుస దొంగతనాల కేసులను జగిత్యాల రూరల్ పోలీసులు ఛేదించారు.ఈ కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు,వారి వద్ద నుంచి సుమారు 4.52 లక్షల రూపాయల విలువైన దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ వెల్లడించారు.జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా, గురువారం ఉదయం ధరూర్ గ్రామ శివారులోని జగిత్యాల బైపాస్ రోడ్డుపై గల అంబేద్కర్ విగ్రహం సమీపంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న టి జి 21టి 1774 నంబరు గల ఆటో రిక్షాను ఆపి తనిఖీ చేయగా, అందులో భారీ సంఖ్యలో బ్యాటరీలు, యూపీఎస్ పరికరాలు బయటపడ్డాయి.వెంటనే ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా,తామే టిఫైబర్ పరికరాల దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు బండ అంజయ్య గతంలో టిఫైబర్‌కు అనుబంధ సంస్థ అయిన స్టెర్‌లైట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌లో డ్రైవర్‌గా, అనంతరం టెక్నీషియన్‌గా పనిచేసినట్లు తేలింది. ఉద్యోగం మానేసిన తర్వాత గ్రామపంచాయతీ భవనాల్లోని టిఫైబర్ బ్యాటరీలు, యూపీఎస్‌లను దొంగిలించాలనే పథకాన్ని రూపొందించి,తన సహచరులు మండలి రవి,



చెమేల్ల నరేష్‌లకు ఆ విషయాన్ని తెలియజేశాడు.వీరు ముగ్గురూ కలిసి గత నెల రోజులుగా ధర్మారం,లక్ష్మీపూర్,తిమ్మాపూర్, కల్లెడ,సంగంపల్లి, హన్మాజీపేట,అనంతారం, గుట్రాజ్‌పల్లి,అంతర్గాం,గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన టిఫైబర్ పరికరాలను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడ్డారు.దొంగిలించిన బ్యాటరీలు, యూపీఎస్‌లను ఆటోలో తరలించి ఒకచోట నిల్వ చేసి,వాటిని విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో పోలీసులకు చిక్కారు.ఈ కేసులో అరెస్టయిన వారిలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బండ అంజయ్య ,మండలి రవి, చెమేల్ల నరేష్ ఉన్నారు.వీరి నుంచి 14 హాల్బీఎల్ ఆప్టిమజ్ ఎస్ఎంఎఫ్ వీఆర్ఎల్ఏ 12వీ 95ఏహెచ్ బ్యాటరీలు,21 ఎక్సైడ్ పవర్ సేఫ్ ప్లస్ 12వీ 65ఏహెచ్ బ్యాటరీలు,ఒక ఎక్సైడ్ పవర్ సేఫ్ ప్లస్ 12వీ 42ఏహెచ్ బ్యాటరీ,మూడు టన్‌వాల్ ఈవెహికిల్ 12వీ 32ఏహెచ్ బ్యాటరీలు,4 యూపీఎస్ పవర్ సప్లయర్లు,ఒక బజాజ్ ప్యాసింజర్ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆకెనపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

అంతర్గామ్, ప్రభాతవార్త

అంతర్గామ్ మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామంలో అధికారులు గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ను నిర్వహించారు. ఈ ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించాలని కోరారు.అనంతరం పెద్దపల్లి డిప్యూటీ సి ఈ ఓ మండల ప్రత్యేక అధికారి ఆకుల సంజీవరావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులకు లబ్ధి చేకూర్చాలని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, రామగుండం సి. ఐ. కృష్ణ కుమార్, ఎస్. ఐ. బోయ వెంకట స్వామి, ఎంపీడీఓ తిరుపతి,ఎంపీవో వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శి కోడిపుంజుల రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇద్దరికి చూపులు ప్రసాదించిన నేత్రదాత పొట్టి రాజిరమ్మ



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల గ్రామస్తులైన కొట్టే రాజవీరమ్మ ఆరోగ్యంతో మరణించగా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు మెరుగు భీష్మాచారి నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో వాసన్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలో సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ తరలించారు ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించిన భర్త కొట్టే భీమయ్య కూతురు బోలు గుడ్డు విజయలక్ష్మి అల్లుడు హరీష్ బాబు మనవడు సాయి తేజ మనమరాలు సహన ఓదెల ప్రతినిధులు మెరుగు సారంగం డాక్టర్ వేణు జీడి నవీన్ నేత్రదాతకు నివాళులర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు సమాజ హితం కాంక్షిస్తూ నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి భీష్మచారి ప్రచార కార్యదర్శి వాసు గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ అభినందనలు తెలిపినారు

కల్వచర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

లారీ ఢీకొని ప్రైవేట్ డ్రైవర్ మృతి



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కల్వచర్ల వద్ద మంథని పెద్దపెల్లి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం లో ప్రైవేట్ డ్రైవర్ మృతి చెందాడు.కల్వచర్ల గ్రామానికి చెందిన మారుపాక రమేష్ (36)అనే ప్రైవేట్ డ్రైవర్ లారీ ఢీకొని గురువారం మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామగిరి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రమేష్ తన బైక్ పై వెళుతుండగా కల్వచర్ల మారుతీ నగర్ వద్ద వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం స్థానిక సింగరేణి డిస్పెన్సరీ తరలించగా అప్పటికే మృతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య శ్యామల కూతురు హర్షిత, కుమారుడు వైభవ్ ఇద్దరు పిల్లలు కాగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఎస్సై తాడవేనీ శ్రీనివాస్ తెలిపారు.

9న జిల్లా కలెక్టరేట్ లో జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జూన్ 9న జిల్లా కలెక్టరేట్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 9 మంగళవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ సంస్థలో 30 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, లోన్ ఆఫీసర్, కస్టమర్ రిలేషన్ అసోసియేట్ పోస్టులు పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల్, హుజరాబాద్, జనగాం, నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, నర్సంపేట్, పరకాల, మహబూబాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, బోధన్, ఇచ్చోడా ఆర్మూర్, నిర్మల్ ప్రాంతాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతలు ఇంటర్ ఆపై పూర్తి చేసినవారు ఫ్రెష్, పని అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని, 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు ఉండాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 09 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నెంబర్ 233 కి హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

బీర్‌పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తో పాటు మోతినగర్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో, అలాగే నరసింహులపల్లి, కండెనకుంట గ్రామాల్లోని ఐ.కె.పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత ఆకస్మికంగా పరిశీలించారు.ఐకెపి, ప్యాక్స్ కేంద్రాలలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోళ్లను సాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు పంపాలని స్పష్టం చేశారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి డాక్యుమెంటేషన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉంచకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మానకొండూర్, ప్రభాతవార్త :

మానేరు వాగులో నుండి అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మానకొండూరు ఎస్సై తిరుపతి గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీనివాస్ నగర్, లింగాపూర్ గ్రామ మానేరు వాగులో నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు సదాశివ పల్లిలో ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్, ఓనర్లు అయిన దాడి అఖిలేష్, తాళ్ల శేఖర్, తాళ్ల వీరయ్య, తాళ్ల అవినాష్, కాటం రమేష్ ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

పిడుగుపాటుకు గేదె మృతి

ఆదుకోవాలని రైతు వేడుకోలు

సైదాపూర్, ప్రభాత వార:



సైదాపూర్ మండలం లోని వెన్నం పల్లి గ్రామంలో గురువారం సాయం త్రం సంభవించిన పిడుగుపాటుకు ఒక పాడి గేదె మృతి చెందింది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రైతు మాడ రాజిరెడ్డి తన పిల్లతల్లి బర్రెను శివారులోని శాలకుంట వద్ద మేతకు తీసుకెళ్లాడు. మధ్యాహ్నం సమయానికి తిరిగి వస్తూ దానిని తాడుతో కట్టివేశాడు. అయితే సాయంత్రం ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసి, బర్రెపై పిడుగు పడటంతో అది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ఈ ప్రమాదంలో సుమారు రూ. 75 వేల ఆర్థిక నష్టం వాటిల్లిందని, ఇప్పుడు తల్లి లేని దూడ పరిస్థితిని చూసి రైతు రాజిరెడ్డి బోరున విలపించాడు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని బాధిత రైతుతో పాటు వెన్నంపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామానికి చెందిన పిట్టల సంపత్ (45) గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం, కుటుంబ కలహాల నేపథ్యంలో నెల రోజుల క్రితం ఆయన ఇంట్లో గడ్డిమందు తాగగా, కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జూలపల్లి అధ్యక్షునిగా మారం తిరుపతి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యదర్శిగా కోరె శ్రీనివాస్,డైరెక్టర్లుగా మల్లెత్తుల కనకయ్య,పెద్దల్ల ఐలయ్య,బండారి రమేష్,పోలగాని హేమలత,ధారవేణి రాధ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)రాజకీయ శిక్షణ శిబిరాలను జయప్రదం చేయండి..

కోరుట్ల, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని రైతులు కూలీలు కార్మికులు పేద వర్గాలు ఎదుర్కొంటున్న దేశంలో అనేక సమస్యలపై ఈ శిక్షణ తరగతులలో చర్చిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి చిన్న విశ్వనాథం తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజున శ్రీ ప్రభాకర్ భవన్లో సిపిఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పెట్టుబడుదారి విధానానికి వర్గ దోపిడీకి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన పార్టీ సిపిఐ అని 100 సంవత్సరాలు పూర్తి చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఉపాధి హామీ పథకం చట్టం సమాచార హక్కు చట్టం భవన నిర్మాణ కార్మిక చట్టం మేక కార్మిక చట్టాలు తేవడానికి విశేష కృషి చేసింది సిపిఐ అన్నారు నిజాం సర్కార్ను గద్దె దించడానికి రజాకర్ ఆగడాలను ఎదిరించడానికి పెట్టి సాకిరి విముక్తి కోసం భూమి కోసం ముక్తి కోసం బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం లో సిపిఐ అగ్ర భాగాన నిలిచిందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది ప్రాణాలు కోల్పోయారని 3000 పైగా గ్రామాలు విముక్తి కాబడ్డాయని పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ధర్నా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి ఉద్యమాలలో ముందుండి రాష్ట్రం సిద్ధించే వరకు సిపిఐ పోరాడిందన్నారు.

పలు గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ధర్మారం, కల్లూరు గ్రామాలలో గురువారం ప్రత్యేక గ్రామసభలను ఎంపీడీవో వోదెల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముందస్తు వర్షాకాల సన్నద్ధతలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షాకాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు, మన మహోత్సవం కార్యక్రమాలు, పారిశుద్ధం, స్వచ్ఛత, త్రాగునీటి సరఫరా, ఇతర గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని, ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ రంజిత్ రెడ్డి, కల్లూరు సర్పంచ్ లతా రమేష్, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు సల్మా సుల్తానా, సరిత, గ్రామస్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అంగన్ వాడి భవనాల ప్రారంభం

మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త :



ఐ సి డి ఎస్ ప్రాజెక్టు మేడిపల్లి మండలం లోని మాచాపూర్, కట్లకుంట గ్రామాలలో నూతన అంగన్వాడి భవన కేంద్రాలను శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, ప్రాజెక్టు అధికారిని జయప్రద ప్రాజెక్టు అడిషనల్ అధికారి రాజశ్రీ, ఇన్చార్జి ప్రాజెక్టు అధికారిగా పని చేసిన మమత సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, లావణ్య, రాధ, పద్మావతి, సైనీ సూపర్వైజర్స్, స్థానిక భవన అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, ఉమా, శోభ, సరస్వతి, మంజుల స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

రామక్రిష్ణ డిగ్రీ పిజి కళాశాలల వీడ్కోలు వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాల లో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు "అడియోస్2026" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కె గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మరియు కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు . కళాశాలలో అధ్యాపకులుగా బోధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన లింగాల లక్ష్మణ్, పుల్ల సాయి గౌడ్ ,మామిడిపల్లి రామకృష్ణ, జే .రంజిత్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో జేఏవోగా ఉద్యోగం సాధించిన కైరం కొండ ప్రసాద్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య జిల్లా విద్యాధికారి రాము

భీమారం, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవల ద్వారానే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. గురువారం మండలంలోని రంగాపూర్ లో ఈనెల మూడు నుండి 18 వరకు జరుగుచున్న జయశంకర్ బడిబాట ర్యాలీలో పాల్గొని అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు సంస్కారం నేర్పబడుతుందని వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని, 9 రకాల వస్తువులతో కూడిన కిట్లు కూడా అందించబడతాయన్నారు. జిల్లా ఈ సంవత్సరం కొత్తగా 26 ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభిస్తున్నామని ఈ సంవత్సరం బాసర త్రిబుల్ ఐటీ లో 126 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం జరిగిందని నేడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దబడతారని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాలన్నారు. అనంతరం బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థికి గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పి ఆర్ టి యు టి ఎస్ సంఘం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియలను అందజేశారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడారు జిల్లా విద్యాధికారి ని గ్రామ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి కావేరి కుమార్ మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోయిని పెల్లి రామోహన్ రావు, మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, సీతార్సి బర్ల నారాయణ, ఉపాధ్యాయులు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



కోరుట్ల వార్త



మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామ మాజీ ఎంపిటిసి బాలే ఇస్తారు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో నిజాయితీగా ప్రజాసేవ అందించిన బాలే ఇస్తారు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవరెడ్డి.పిడుగు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణా అభివృద్ధికి భారీ కనుక 1090 కిలోమీటర్ల జాతీయ రహదారులు సహకరించిన నరేంద్ర మోడీ, నితిన్ గాడ్కరి, ధర్మపురి అర్వింద్ ల చిత్రపటాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పాలాభిషేకం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాతీయ రహదారి 63 ఆర్మూర్ టు జగిత్యాల్, జగిత్యాల కరీంనగర్ నాలుగు లైన్ల ఎన్ హెచ్ 563 జగిత్యాల కరీంనగర్ నాలుగు లైన్ల విస్తీర్ణకు గ్రీన్ సిగ్నల్ 1090 కిలోమీటర్ల జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించిన నరేంద్ర మోడీ ఉత్తర తెలంగాణకు జాతీయ రహదారులు నాలుగు లైన్ల విస్తరణకు 7597 కోట్లు మంజూరీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. నిజామాబాద్ నుండి జగిత్యాల వరకు మన పార్లమెంటు 4 లైన్ల రోడ్డు విస్తరణకు సహకరించిన అలాగే మరెన్నో అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, జిల్లా నాయకులు సుదవేని మహేష్, గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, మైదం సత్యనారాయణ, ఉప్పులోటి రాఘవులు, చెట్పెల్లి ఓం ప్రకాష్, తాళ్లపల్లి శ్రీనివాస్, దమ్మ సంతోష్, ఎల్లల నారాయణరెడ్డి,మామిడి మల్లేష్ రెడ్డి,వల్లజి నగేష్, చిట్యాల రాజేందర్, దామ శ్రవణ్, నారవేణి విజయ్, గుంటుక నాగరాజ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

-కలెక్టర్ కె.హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త:

మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో నిర్మిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ ధర్మేందర్ లతో కలిసి సందర్శించారు. పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి త్వరలో



ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. భవనానికి రంగులు, విద్యుత్ సంబంధించిన పనులు, కిటికీలు, దర్వాజాలు బిగించే పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, భవన నిర్మాణం గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు పంటల మార్పే మార్గం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 04, ప్రభాతవార్త:

మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. గురువారం కుంటాల మండలం అంబగంటి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్, ఖానాపూర్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. గ్రామస్థులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సభలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ నివేదికల ప్రకారం ఈ ఖరీఫ్‌లో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నీటి ఎద్దడిని తట్టుకునే కందులు, మినుములు, పెసర్లు, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను ఎంపిక చేసుకోవాలని, ఇందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందిస్తారని భరోసా ఇచ్చారు.దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును ప్రతి రైతు ఒక అవకాశంగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటికే జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు ఎకరానికి మంచి లాభాలు గడిస్తున్నారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ పద్ధతులను ఏర్పాటు చేసుకుంటే నీటి వృథాను అరికట్టడంతో పాటు ఉత్పాదకత పెరుగుతుందని వివరించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో నకిలీ విత్తనాల బెడదపై కలెక్టర్ ప్రత్యేకంగా హెచ్చరించారు. రైతులు కేవలం లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతి సారి తప్పనిసరిగా జీఎస్టీ బిల్లు తీసుకోవాలని, బిల్లు ఉంటేనే నష్టపోయిన పక్షంలో



నష్టపరిహారం క్లెయిమ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ బృందాలతో తనిఖీలు ముమ్మరం చేశామని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వాతావరణం అనుకూలించకపోయినా నష్టాలను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పంటలే శరణ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామంలో ..15 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం, జీవనోపాధి ఆర్థిక సాధికారిత కేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మహిళలకు కుట్టు మిషన్, ఫుడ్ ప్రాసెసింగ్‌పై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తామని డీఆర్‌డీఓ విజయలక్ష్మి తెలిపారు.గ్రామసభకు విచ్చేసిన అధికారులకు మహిళలు మంగళహారతులు, కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీఏఓ అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్ జ్యోతిబాయి, ఎంపీటీసీలు, వ్యవసాయ శాఖ ఏఈఓలు, మహిళా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా అంబారిపేట అడుగులు

ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల హుస్నాబాద్ మండలం అంబారిపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ప్లాస్టిక్ నిషేధంపై స్థానికులు తీసుకున్న నిర్ణయం ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ సీఈవో గౌతమ్ రెడ్డి సమక్షంలో,గ్రామస్తులు ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని దృఢ ప్రతిజ్ఞ చేశారు.సభలో పాల్గొన్న సీఈవో గౌతమ్ రెడ్డి గ్రామాభివృద్ధికి సంబంధించి ఏడు కీలక అంశాలను వివరించారు.ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని,తద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని,ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో,ఎంపీవో,ఏవో,ఏఈ,ఎస్ఐలతో పాటు గ్రామస్థాయి అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు గ్రామ సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వలంటీర్ల,సంఘాల పాత్రను కొనియాడారు.సమిష్టి కృషితోనే గ్రామాన్ని ఆదర్శంగా మార్చవచ్చని అధికారులు భరోసా ఇచ్చారు.

జగిత్యాల నియోజకవర్గంలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

రాయికల్ ప్రభాతవార్త:

జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా పండుగలో భాగంగా జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ పునుగోటి పవన్ రావు గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అబ్జర్వర్ మాధవి మరిపెల్లి గారు, తాండ్ర శ్రీనివాస్ గారు, జిల్లా ఇంచార్జ్ చెర్లపల్లి అమర్‌దీప్ గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన నాయకులు నీలగిరి రాజేందర్, నందు నాయక్, ముహమ్మద్ ఇంతియాజ్, మాదాడి పురుషోత్తం రావు, శ్రీకర్, వొద్దినేని వెంకటేష్, రిజ్వాన్, సుజాత, యుగేందర్, రమేష్, రవీందర్ నాయక్, రవి, మ్యాక్ మారుతి, వేణు, వంశీ, నరేందర్, ప్రసాద్, ప్రదీప్, సునీల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర హక్కులు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రక్షణ సేన కట్టుబడి పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.



ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 4, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం, మొక్కజొన్నల దిగుమతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యంతో పాటు గోదాములకు వచ్చిన మొక్కజొన్నలను దిగుమతి చేసి నిల్వ చేయాలని నిర్వాహకులకు సూచించారు. హమాలీల పులి వేతనం చెల్లింపులపై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తో మాట్లాడి సకాలంలో కూలి డబ్బులు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా కర్నె భూమారెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల నియోజకవర్గం అసెంబ్లీ ప్రెసిడెంట్ గా జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన కర్నె భూమారెడ్డి నియమిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా,మోరపల్లి గ్రామ ఎంపీటీసీ గా, యువజన కాంగ్రెస్ ఇంచార్జి వైస్ ప్రెసిడెంట్ గా విశిష్ట సేవలు అందించిన భూమారెడ్డి కృషిని గుర్తించి తాజాగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షునిగా నియమించారు.పార్టీ పటిష్టత, యూత్ కాంగ్రెస్ నిర్మాణం,వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా చేసిన అయన సేవలు,కృషికి తగిన గుర్తింపు దక్కిందని భూమారెడ్డి పేర్కొన్నారు. తన పై నమ్మకం ఉంచి,తనకు ఈ బాధ్యత కల్పించేందుకు సహకరించిన డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ తో పాటు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ టీం సభ్యులకు భూమారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత,యువజన కాంగ్రెస్ బలోపేతం దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు.కాగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గా భూమారెడ్డి నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న గంగాదేవిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాల పెళ్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి చక్రధర్ తల్లి గంగాదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా గంగాదేవి ఆరోగ్య పరిస్థితిని అందుతున్న వైద్య చికిత్స వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ఎమ్మెల్యే,ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని పెద్దిరెడ్డి చక్రధర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ.7,597 కోట్ల మంజూరు

మోడీ, అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.7,597 కోట్ల నిధులు మంజూరు చేయడంపై బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మెట్‌పల్లి పాత బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనుప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధోనికెల నవీన్ మాట్లాడుతూ, తెలంగాణలో 190 కిలోమీటర్ల జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని అన్నారు. ఎన్‌హెచ్63 ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు, అలాగే ఎన్‌హెచ్563 జగిత్యాల- కరీంనగర్ రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారి ప్రాజెక్టుల ద్వారా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం, వ్యాపార రంగాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థిక ప్రగతికి ఈ ప్రాజెక్టులు బలాన్నిస్తాయని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్



పరిధి అభివృద్ధి కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ నిరంతరం కృషి చేస్తున్నారని, కేంద్రం నుంచి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకు రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగు తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేంద్ర ప్రభుత్వానికి మెట్‌పల్లి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్లు బొడ్ల వసుధ నాగేష్, దివ్య కిషోర్, స్రవంతి లింగేశ్వర్, అరిగెల అనూష రాకేష్, గుంటుక సదాశివ్, జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, తోకల సత్యనారాయణ, తల్లోజి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, బత్తిని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భర్తీపూర్ బాబా వికృత చేష్టలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ మోహన్ బాబా వికృత చేష్టలపై గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్లో పత్రికా ప్రకటనల్లో విస్తృతంగా ప్రచారంలో ఉన్న ఇంతవరకు విచారణ జరిపి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ నాయకత్వంలో జిల్లా ప్రతినిధి బృందం భర్తీపూర్ గ్రామాన్ని దర్గాను, శివాలయ ట్రస్టును సందర్శించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులోచన, అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సుధారాణి, అధ్యక్షురాలు వల్లపు సుజాత, సిపిఎం సీనియర్ నాయకులు నరసయ్య బృందంలో ఉన్నారు. తక్కువ సమయంలో అడ్డదారిలో డబ్బులు సంపాదించడం కోసం బాబా అవతారం ఎత్తిన మోహన్ బాబా హిందూ, ముస్లిం ప్రజల విశ్వాసాలు, నమ్మకాలను సొమ్ము చేసుకోవడానికి దర్గా, శివాలయం ట్రస్టు నిర్మించి అడ్డదారులు డబ్బులు సంపాదించడం మొదలు పెట్టాడు. తక్కువ సమయంలోనే కోట్లాది రూపాయలు సంపాదించాడు. మహిళల భక్తి విశ్వాసాలను ఆకట్టుకొని తన మహిమల ద్వారా బాధలకు విముక్తి కలిగిస్తా, సంతాన సౌఫల్యం చేస్తా, మూడవిశ్వాసాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడు. భక్తి రూపంలో మహిళలను లొంగదీసుకుని వికృత రూపాలకు శారీరక సంబంధాలు ఏర్పరచుకొని సీక్రెట్ కెమెరాల ద్వారా వీడియోలు ఫోటోలు తీయించి బ్లాక్ మెయిల్ చేస్తూ శారీరక అవసరాలు తీసుకోవడం లేదా డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతుందని, గత నెల రోజులుగా ఈ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. బయటపడిన వీడియోలు ఫోటోలు చాలా జుగుప్సాకరంగా బాబా మహిళలతో గడిపిన తీరు చాలా దారుణంగా ఉన్నాయి. ఇప్పటికే ఒక మహిళకు సంతానం కల్పిస్తానని 80 వేల రూపాయలు తీసుకొన్నట్లు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో మోసం చేసిన ఎఫ్ఐఆర్ కాపీ నమోదయింది. ఢిల్లీలో డేరా బాబా లాగా జగిత్యాలలో మరొక భర్తీపూర్ బాబా బాగోతాలు విస్తృతం కాకముందే జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని బాబా చర్లపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధి సాధ్యం

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 12,23,24,26 వార్డు సభలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక అడ్డిదారుల సంఘంలో 12,23,24,26 వార్డులకు గాను నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మన ఇల్లు ఎలా శుభ్రంగా ఉంటుందో మన పరిసరాలు అలాగే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మన ఇంట్లో వెలువడినటువంటి చెత్త చెదారం తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి సంబంధిత చెత్త బండికి ఇవ్వాలని కోరారు.వర్షాకాలం దృష్ట్యా కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ డ్రైన్ లో వేయవద్దని అలాగే మన పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలవాలని అమ్మ మనకు జన్మనిస్తే మొక్కలు మనకు పునర్జన్మనిస్తాయని తెలిపారు. వార్డు సభలో పలు అంశాలపై చర్చించడం జరిగింది ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2026. "జల్ సంచయ్‌జల్ భగీధారి" కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం. డ్రైన్ల పూడికతీత, శుభ్రపరచడం,రుతుపవనాల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళిక,త్రాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వ నివారణ, పారిశుధ్యం, రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు, మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలు పిల్లలకు ఆరోగ్యాన్ని అందించే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదల సంబంధించిన విషయాలు తల్లికి సంబంధించిన విషయాలు వివరించారు.ఎన్సీడిసీఎల్ ఏఈ మాట్లాడుతూ విద్యుత్ కి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండడానికి సంబంధిత వార్డుకు లైన్మెన్, జేఎల్ఎం అందుబాటులో ఉన్నారని తెలిపారు, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఎండ క్నాల వడదెబ్బతో ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలని అలాగే రోజువారీగా ఎండ సమయంలో బయటికి వెళ్లిన విధిగా నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, దిడ్డి కోమల, దిడ్డి రాము, గడ్డం దీక్షిత్, వినయ్ దిలిశి సి ఎల్ ఆర్ పి,ఆర్ పి లు, సిపిడిఎల్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు,ఏఎల్ఎం, జేఎల్ఎం, వార్డుల పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

కాంగ్రెస్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రం, ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మెట్‌పల్లిలో కాంగ్రెస్ నాయ కులు గురువారం ఆందోళన చేపట్టారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రైస్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించబోమన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అలాంటి మహానుభావుడిని అవమానించేలా మాట్లాడడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించకుండా రాజకీయ వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. తెలంగాణలో రాజకీయాలు చేయాలనుకునే వారు ముందుగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని సూచించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రైస్ మాట్లాడుతూ... తెలంగాణ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గద్దర్ వంటి ఉద్యమకారులను అవమానించడం తెలంగాణ ప్రజలందరినీ అవమానించినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్, సీనియర్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, ఖాజా అజీమ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల భరత్, బర్ల వంశీ, జెట్టి లక్ష్మణ్, బర్ల సూరి, బుర్ర మహేందర్, కారం శివ, రేంజర్ల అజయ్, బురుసు నాగరాజ్, సమ్ము, నజీమ్, తైసిల్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు పోల్కం శివ, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి సమస్యలను తీసుకురావాలి

-- ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని

జమ్మికుంటప్రాజుర్‌రాబాద్, ప్రభాత వార్త: వార్డుల్లో ఎదురవుతున్న వివిధ సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, తద్వారానే వాటికి త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజురా బాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో, వివిధ గ్రామాల్లో ప్రత్యేకంగా వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి వార్డు సభలు ఒక చక్కని వేదికని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల్లోని డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలపై స్థానికులు అధికారులతో చర్చించి, తమ వినతులను అందజేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆదేశించారు. వార్డుల్లోని ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అంబేద్కర్ భవనం కొరకు వినతి పత్రం అందజే త



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల కేంద్రములో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని గత ప్రభుత్వ హయములో నిర్మించి మధ్యలోనే నిలిపివేశారు.ఇంకా భవనం పూర్తి స్థాయిలో భవనం నిర్మాణం కావాలంటే 50 లక్షల బడ్జెట్ కావాలని గురువారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ ఆధ్వర్యములో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ భవనం పూర్తి కాగానే మండలములో ఎస్సీ కులాలకు విజ్ఞాన కేంద్రం గా ఉపయోగ పడుతుందని అన్నారు.ఆసంపూర్తిగా ఉన్న భవనానికి నిధులు మంజూరు చేసి మండలములోని దళిత యువకులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి తిరుపతి,రొడ్డ భాను,తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నేతకు పరామర్శ.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ బిఆర్ఎస్ బూత్ అధ్యక్షులు పెద్ది రాజు,పెద్ది రఘు లతండ్రి ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఇక్కడ బిఆర్ఎస్ నేతలు ఎగుమామిడి వెంకటరమణ రెడ్డి,కందుకూరి రామాగౌడ్,బండి జగన్,ఉప సర్పంచ్ అసాని శ్రీకాంత్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి,రాగిపెల్లి కిష్టారెడ్డి,పోతారాజు కొండయ్య తదితరులు ఉన్నారు..

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో మండల కేంద్రంలో ఉన్న తాగు నీటి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ మామిడి రాజు తెలిపారు.మండల కేంద్రములో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తో పాటు 2వ వార్డులో బోర్ వేసి మోటారు బిగించినట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు, విద్యార్థినులకు భవిష్యత్తులో కూడా ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు కార్తీక్.రాకం సుమన్.మామిడి శ్రీనివాస్,కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

యాదవ జాతి సమగ్ర అభివృద్ధికి కృషి

సంఘం నాయకులకు సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

యాదవ జాతి సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవులు ఎదురుకుంటున్న పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. యాదవుల సంఘటితంతోనే సమస్యలు పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కంటే స్వామి, సుద్దాల రాజయ్య, సత్తయ్య, దోమకొండ మల్లేష్, హనుమయ్య, రాజలింగం, దోమకొండ శేఖర్, కొక్కు రాజయ్య, మారబోయిన కృష్ణమూర్తి లతోపాటు పలువురు పాల్గొన్నారు

సన్నరకం సాగుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

పలు గ్రామాలలో అధికారుల గ్రామసభలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:ఖరీఫ్ సీజన్లో రైతులు సన్నరకం ధాన్యం పండించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తహసిల్దార్ మారుతి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారము గంభీరావుపేట మండలం గజ సింగవరం, రాజేశ్వరరావు నగర్, మల్లుపల్లి, సముద్ర లింగాపూర్, గోరంటాల గ్రామాలలో అధికారులతో కలిసి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడి ఉండకుండా పంట మార్పిడితో ముందుకు వెళ్లాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుపై వివరించారు. అదేవిధంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న దృశ్య సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఆయా గ్రామాల సర్పంచులు మురికి కాల్వల నిర్మాణము కాల్వల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి ఒకరు సర్ లో ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. బిఎల్వోలు ఇంటింటా తిరిగి ఓట్ల వివరాలు సేకరిస్తున్నారని 18 సంవత్సరాలు నిండి తప్పిపోయిన లేదా ఇతర చోట్ల ఉన్నవాళ్లు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. గ్రామ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎవరికి అందుకున్న తెలిపిన పక్షంలో ప్రభుత్వపరంగా అందిస్తామన్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో ఎంపీడీవో రాజేందర్, వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఎంపీ ఓ సుధాకర్, గ్రామ సర్పంచ్ లు ఉమ్మారెడ్డి విమల, పిట్ల బాబు, కమ్మరి గంగ సాయవ్వ, బొల్లి సత్యం, ఎర్రం లతిక లతోపాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం

.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ మేరకు గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని పలు సూచనలను చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నరు. వాహనదారులు తమ స్వీయారక్షణార్థం,కుటుంబ క్షేమం కొసం తప్పని సరిగా హెల్మెట్ సిట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నపడం, ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లో ఉన్న రహదారి భద్రతా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు.మహిళలు,యువతులు, బాలికలు జిల్లా షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్,కాలేజ్,పని చేసే ప్రదేశాల్లో మహిళలు,విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే నిర్భయంగా షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్ ని సంప్రదించాలని సూచించారు.భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తు మాధకద్రవ్యాల నిర్ములనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ ఉపేందర్ చారి,వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతే ముఖ్యం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేసవి సెలవులు ముగిసి స్కూళ్లు, కాలేజీలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణా భద్రతపై రవాణా శాఖ (ఆర్ టి ఓ) ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రాణాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ఫిట్నెస్ లేని బస్సులను రోడ్లపైకి తెస్తే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఓ శ్రీనివాస్ గట్టిగా హెచ్చరించారు.

జిల్లాలో మొత్తం 168 విద్యా సంస్థల బస్సులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 87 వాహనాలు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందినట్లు ఆర్టీఓ వెల్లడించారు. మిగిలిన వాహనాల యజమానులు తక్షణమే ఫిట్నెస్ పరీక్షలు పూర్తి చేయించుకోవాలని ఆయన సూచించారు. స్కూల్ బస్సుల్లో అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించేలా యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలకు తావులేకుండా వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

దీనితో పాటు డ్రైవర్ల నైపుణ్యానికి సంబంధించి రవాణా శాఖ కీలక నిబంధనను విధించింది. విద్యా సంస్థల బస్సులను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా ఇంటర్నేషనల్ డ్రైవర్ ట్రైనింగ్ స్కూల్‌లో మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పూర్తి చేసి, అందుకు సంబంధించిన సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. ఆ శిక్షణ సర్టిఫికేట్ కలిగిన డ్రైవర్లు ఉన్న బస్సులకే ఫిట్నెస్ మంజూరు చేస్తామని ఆర్టీఓ శ్రీనివాస్ స్పష్టం చేశారు

సిరిసిల్ల వార్త



పలు గ్రామాల్లో గ్రామ సభలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలములోని పొత్తూరు,నర్సక్కపేట, జవారి పేట,గాలిపల్లి, తాళ్లపల్లి,పత్తి కుంటపల్లె,కేశన్న పల్లె, ఆరెపల్లె,ముస్కానిపేట గ్రామాలలోగురువారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు.గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో అధికారులు పలు అంశాల గూర్చి గ్రామస్తులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్,ఎంపిడిఓ శశికళ,ఎంపిఓ శ్రీనివాస్,ఎంఏఓ ప్రవీణ్,ఎంఇఓ శ్రీనివాస్ గౌడ్,ఏకేపి ఏపిఎం కుమారస్వామీ,ఏపిఓ చంద్రయ్య,ఆర్ఐ సంతోష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయరాదు సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని రోడ్లపై మురికి కాలువలలో చెత్త వేయరాదని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. 3,16, 27 , వార్డులలో ప్రజా పాలనా ప్రగతి నివేదిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన స్పెషల్ వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభ కార్యక్రమాల ద్వారా ప్రజలకు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండ అవగాహన కార్యక్రమాల నిర్వహించడం, ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా డైల్ 121 సేవలను తెలియజేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల , అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించడం జరిగిందన్నారు. వర్షాకాలం దృష్ట్యా చేపట్టవలసిన డ్రై డే కార్యక్రమాల పట్ల అవగాహన కలిగిస్తూ అదేవిధంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వాటికి ప్రజలు దరఖాస్తు చేసుకునేలా వార్డు సభలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ వాహనానికి సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదిర్ ఫాషా , డి ఈ వాణి , ఏఈ నరసింహస్వామి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

అంతర్జాతీయ రహదారుల నిధుల కేటాయింపుపై బీజేపీ శ్రేణుల సంబరం

తుంగూరులో మోడీ, అర్వింద్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు అంతర్జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులను విడుదల చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. జగిత్యాల జిల్లాకు రహదారుల నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, అలాగే నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి తుంగూరు గ్రామ కూడలిలో బీజేపీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు పార్టీ జెండాలు చేతబూని, దేశ ప్రగతికి, జిల్లా అభివృద్ధికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. "నరేంద్ర మోడీ జిందాబాద్", "ధర్మపురి అరవింద్ నాయకత్వం వర్ధిల్లాలి" భరతమాతకు జై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని



నింపారు.జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ఈ సంబరాలలో బీర్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఆడేపు నరసయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్, ఉపాధ్యక్షులు శిల్పా రమేష్, కోమనుపల్లి సర్పంచ్ శివతి రమేష్, కొలాయ్ ఉప సర్పంచ్ నాగరాజు, సీనియర్ నాయకులు ఆడేపూ రమేష్,ప్రతాప్, ఉయ్యాల స్వామి,ముఖ్య నాయకులు, తుంగూరు గ్రామ పార్టీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ.వీ.ఎం. గోదాము తనిఖీ

భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ లో భాగంగా గురువారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం. లను భద్రపరిచిన గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతినెల ఈ.వీ.ఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సి.సి. కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి



లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తత తో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, రాజకీయ పార్టీ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోరపల్లి పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

-హాజరైన తాటిపర్తి జీవన్ రెడ్డి,సీకే రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యువజన నాయకులు తాటిపర్తి సీకే రెడ్డి,స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు హాజరయ్యారు.గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న నాయకులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో జీవన్ రెడ్డి, సీకే రెడ్డి దంపతులు పాల్గొని,శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం వారు మాట్లాడుతూ,గ్రామ దేవతల ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.సంప్రదాయబద్ధంగా సాగే బోనాల పండుగ మన సంస్కృతికి నిదర్శనమని,ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మోరపల్లి గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

పంట అవశేషాలు కాల్చొద్దని రైతులతో ప్రతిజ్ఞ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు. కేతి బచావో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ రాబోయే వానాకాలంలో ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని, వరి సాగులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సన్న రకాలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. అనంతరం రైతు గోగూరి గోపాల్ రెడ్డి పొలాన్ని సందర్శించి వరి కొయ్యలను రోటవేటర్‌తో భూమిలోనే కలియదున్నిన విధానాన్ని పరిశీలించారు. ఇతర రైతులు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్య కాళ్లకు నిప్పు పెట్టవద్దని సూచించారు. గ్రామసభలో రైతులతో పంట అవశేషాలు కాల్చబోమని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే భవిష్యత్తులో ఎవరైనా పంట వ్యర్థాలను కాల్చితే జీవో నంబర్-27 ప్రకారం గ్రామపంచాయతీలు జరిమానాలు విధించే అవకాశం ఉందని తెలియజేస్తూ గ్రామపంచాయతీ తీర్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ చింతల తాడేం నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, సెక్రటరీ, ఏఈఓ రాజేష్, రైతులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



మొరపెల్లిలో వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

-పాల్గొన్న దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మొరపెల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలతో కలిసి బోనమెత్తి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వసంత సురేష్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణ జరిగిందని,దీనివల్ల ముదిరాజులు చేపల పెంపకానికి ఎంతో అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.ముదిరాజుల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ వారికి చేపల విక్రయాల నిమిత్తం సబ్సిడీపై ప్రత్యేక వాహనాలను అందజేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. అయితే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని,ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె విమర్శించారు.అనంతరం మొరపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన వసంత సురేష్,విద్యా సంవత్సరాంత పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ సన్మానించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి, కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిల్నేని ఆనంద్ రావు,ఉప సర్పంచ్ గంగరాజు,మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్,లింగారెడ్డి,రామ్ మోహన్, వార్డ్ సభ్యులు తిరుపతి రెడ్డి,చంద్ర శేఖర్ లతో పాటు ముదిరాజు సంఘ సభ్యులు గంగాధర్, భూమయ్య,నజన్,శేఖర్,రాజు,ఇతర నాయకులు దేవయ్య,తిరుపతి గౌడ్,సతీష్, అమరేందర్,రమేష్,పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బచ్ పన్ స్కూల్ నవీన్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

-పలువురి అభినందనలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బచ్ పన్ ప్లే స్కూల్,అకాడమీక్ హైట్స్ ప్రైమరి స్కూల్ డైరెక్టర్, కరెస్పాండెంట్,వల్లంపల్లి మాజీ సర్పంచ్ వెల్మ నవీన్ రెడ్డికి అమెరికాలోని మేరీలాండ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన 36వ వరల్డ్ స్కూల్ సుమ్మిట్ లో ఒలింపిక్ పతక విజేత సాక్షిమాలిక్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ బచ్ పన్, అకాడమీక్ హైట్స్ ప్రైమరి స్కూల్ ద్వారా జగిత్యాలకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లాలో నిరుద్యోగ యువతకు అప్రెంటీస్‌షిప్ అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఈ నెల 8వ తేదీ సోమవారం నాడు ఖిప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ మేళాఖిను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలిపారు.నర్సింగపూర్‌లోని ప్రభుత్వ ఏటీసీ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ఈ మేళా ప్రారంభం కానుంది.ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులతో పాటు,జూలై 2026లో పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు సైతం ఈ మేళాలో పాల్గొనే అవకాశం కల్పించారు.వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ మేళాకు హాజరై అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. మరిన్ని వివరాల కోసం ఎ. మహేశ్ 9666222621,ఎ. రవి 9885581498 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

జాతీయ రహదారిపై మోసపూరిత ప్రకటనలు

-మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

2016లోనే మంజూరైన జాతీయ రహదారిని, ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా ఆమోదించినట్లుగా చిత్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపించారు.గురువారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాటి సీఎం కేసీఆర్, ఎంపీ వినోద్ కుమార్ కృషి ఫలితంగా ఎన్.హెచ్563 మంజూరైందన్నారు. అప్పుడే టెండర్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. గతంలోనే భూసేకరణ, పరిహారం చెల్లింపులు కూడా జరిగాయని, కరీంనగర్ వరంగల్ మధ్య పనులు 60 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అప్పటికే మంజూరైన పనులను తామే కొత్తగా తెచ్చినట్లుగా ఎంపీ బండి సంజయ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తట్టెడు మట్టి కూడా



తీయకుండా, పదే పదే పనులు ప్రారంభించామంటూ ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు ఈ మోసపూరిత ప్రకటనలను గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకుంటూ రాజకీయ లబ్ధి పొందడం తగదని ఆయన హితవు పలికారు..

బలమైన విద్యా పునాది నిర్మించుకోవాలి

-మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ

-కరీంనగర్ లో రెసొనెన్స్ ఫౌండేషన్ సెంటర్ ప్రారంభం





కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాలని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ రేకుర్తిలోని ఓ ప్రైవేట్ హోటల్ వేదికగా ఏర్పాటు చేసిన రెసొనెన్స్ ఫౌండేషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

-ఫలితాల ఆధారిత విద్యే లక్ష్యం

రెసొనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధన ద్వారా విద్యార్థుల్లో ప్రాథమికాంశాలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఐఐటీజేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో సిద్ధం చేయడానికి ఈ ఫౌండేషన్ సెంటర్ సహాయపడుతుందని పేర్కొన్నారు. రెసోనెన్స్ విద్యాసం2001లో రాజస్థాన్‌లోని కోటాలో ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి ఆర్కే వర్మ చేత స్థాపించబడిందన్నారు.గత రెండు దశాబ్దాలుగా 87 నగరాల్లో 150కి పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందన్నారు.అందులో 3.3 లక్షల మంది ఐఐటీ, ఎన్ఐటీ, టాప్ మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు పొందారనీ తెలిపారు. 2018లో హైదరాబాద్‌లో ఒకే ఒక్క క్యాంపస్‌తో ప్రారంభమైన రెసోనెన్స్, కేవలం 7 ఏళ్లలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 50కి పైగా క్యాంపస్‌లతో విస్తరించిందన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతం నుండి 6,100 మందికి పైగా విద్యార్థులు ఐఐటీలు, నీట్, ఎయిమ్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలలో సీట్లు సాధించారు. ప్రస్తుతం ఈ సంస్థ స్కూల్స్, ఈలెర్నింగ్, గ్లోబల్ స్టడీస్ రంగాల్లోకి కూడా విస్తరిస్తోందనీ వివరించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 50కి పైగా క్యాంపస్‌లతో విజయవంతంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.

బడిబాట కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి

-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

-పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

-అదనపు కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి, ప్రతి పాఠశాల వయస్సు గల బాలబాలిక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తానాజీ వాకడే, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వినూత్న కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, తండాలు, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఐదేళ్లు నిండిన ప్రతి బాలబాలికను ప్రథమ తరగతిలో చేర్పించడంతో పాటు, ట్రాన్సిషన్ తరగతులైన 5వ నుంచి 6వ తరగతి, 7వ నుంచి 8వ తరగతి, 10వ తరగతి అనంతర ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, పచ్చదనం, ఆకర్షణీయమైన వాతావరణంతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు సూచించారు. విద్యార్థులకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలని, పాఠశాల ఆవరణలను రంగురంగులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. బడిబాట కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రత్యేక "బడిబాట గీతం" రూపొందించాలని కూడా ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత మాట్లాడుతూ బడిబాట కార్యక్రమ విజయవంతానికి గ్రామీణాభివృద్ధి శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని, విద్యాశాఖతో సమన్వయంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జెడ్పి సీఈవో పవన్ కుమార్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్లు శ్రీనివాసు అశోక్ రెడ్డి శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, సీడీపీఓలు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

ప్రతి ఒక్కరు తల్లి పేరు మీద మొక్క నాటాలి

-మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు

-వెల్దిలో..ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద లేదా తల్లి జ్ఞాపకార్థం కనీసం ఒక మొక్క నాటి, మొక్క సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని మానకొండూరు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. గురువారం మానకొండూరు మండల పరిధిలోని వెల్ది గ్రామంలో ఏక్ పేడ్ మాకే నామ్ (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్, మానకొండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి వాటి సంరక్షించాలని ప్రజలకు సర్పంచ్ పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ నర్సరీ కేంద్ర ఆవరణలో గ్రామ ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, పాలకవర్గ సభ్యుడు గడమల రేవన్, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ తో కలిసి సర్పంచ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మహేందర్,రంజిత్, సంపత్, నరేష్, పాల్గొన్నారు.

మద్దికుంటలో ఉచిత వైద్య శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మద్దికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 51 మందికి టీబీ నిర్ధారణ వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. టీబీ వైద్య పరీక్షలో నిర్ధారణ అయితే రోగులు ఆరు మాసాలు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటే రోగం నయమవుతుందన్నారు. టీబీ ప్రాణాంతక వ్యాధి కాదని, భయాందోళన చెందవద్దని ప్రభుత్వ మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల నిరక్ష్యం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిల్ల శ్రీధర్, డాక్టర్. సాయి ప్రసాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. ఎల్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న మన్నెంపల్లి కాంగ్రెస్ గ్రామాశాఖ కి చెందిన కాంగ్రెస్ నాయకులు తూముల శ్రీనివాస్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, నాంపల్లి ఆంజనేయులు, పోతుగంటి రమేష్ లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు.నేటి నుండి కాంగ్రెస్ పార్టీ కి వారికి ఎలాంటి సంబంధం లేదు.

పంట అవశేషాలను కలిపి దున్నడమే మేలు

-- వరి కొయ్యల దగ్ధంతో రైతుకు, పొలానికి తీరని నష్టం

-- హుజురాబాద్ ఏడిఏ గుండా సునీత

జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త: వరి కోతలు పూర్తయిన తర్వాత వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న పంట అవశేషాలను కాల్చరాదని, వాటిని భూమిలోనే కలియదున్నడం వల్ల పొలానికి, రైతుకు ఎంతో మేలు కలుగుతుందని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు (ఏడిఏ) గుండా సునీత అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌లో రైతు గూడూరి స్వామి రెడ్డి తన పొలంలో రోటరీ మల్చర్ సహాయంతో వరి కొయ్యలను భూమిలో కలియదున్ని ప్రత్యక్షంగా చూపించగా, ఈ క్షేత్ర ప్రదర్శనను పరిశీలించిన ఏడిఏ మాట్లాడుతూ పంట అవశేషాలు భూమిలో కుళ్లి హ్యూమస్‌గా మారి సేంద్రియ కార్బన్‌ను, నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలను తిరిగి నేలలో కలిపి భూసారాన్ని పెంచుతాయని, నేల పొరలు మెత్తబడి గాలి ప్రసరణ, వేర్ల పెరుగుదల, నీటి నిల్వ సామర్థం మెరుగవుతాయని వివరించారు. అలాగే బ్యాక్టీరియా, ఫంగస్ లాంటి లాభదాయక సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి, నేల కోత నివారణతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. ఇదే సమయంలో వ్యర్థాలను కాల్చడం వల్ల నత్రజని, గంధకం వంటి పోషకాలు పొగ రూపంలో వాతావరణంలో కలిసిపోయి రైతు నష్టపోతాడని, అధిక ఉష్ణోగ్రతలకు మిత్రపురుగులు చనిపోయి భూమి నిస్సారమవడమే కాకుండా వాయు కాలుష్యం పెరిగి శ్వాసకోశ వ్యాధులు, కంటి మంటలు వస్తాయని, ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు జరిగే ముప్పు ఉందంటూ, గ్రీన్‌హౌస్ వాయువులతో వాతావరణ మార్పులకు కారణమవుతుందని హెచ్చరించారు. పర్యావరణానికి నష్టం కలగకుండా పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నుతున్న రైతు స్వామి రెడ్డి ఇతరులకు ఆదర్శమని, మిగతా రైతులు కూడా ఇదే పద్ధతిని పాటించాలని పిలుపునిచ్చిన ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఈఓ నిఖిల్ కుమార్,



స్థానిక రైతులు దండ వెంకట రమణా రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బండి సమ్మయ్య, గూడూరి చైతన్య రెడ్డి, ఆరె రామచంద్రం, గూడూరి లక్ష్మారెడ్డి, చెవుల సమ్మయ్య, కాటిపల్లి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-- ఇప్పల నర్సింగాపూర్ శివారులో భారీ మంటలు....



హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ (మూడు చింతల వెనుక) గుర్తుతెలియని వ్యక్తులు కొయ్యకాళ్లకు నిప్పు పెట్టడంతో 3 కిలోమీటర్ల మేర మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో రైతుల కరెంట్ మోటార్లు, సర్వీస్ వైర్లు దగ్ధమవగా.. సరైన రహదారి లేకపోవడంతో ఫైర్ ఇంజన్ లోపలికి వెళ్లలేకపోయింది. మంటలు ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లి శివారు ఇళ్లకు వ్యాపించే ప్రమాదం ఉన్నందున.. గ్రామస్తులు వెంటనే స్పందించి మంటలు ఆర్పేందుకు సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

కరుణించిన వరుణ దేవుడు...పులకించిన పుడమి తల్లి...

-- భానుడి భగభగలకు బ్రేక్...

ఉక్కపోత నుండి ప్రజలకు తీవ్ర ఉపశమనం

-- రైతాంగంలో చిగురించిన ఆశలు...

వానకాలం సాగుకు శుభసూచి...!

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో గురువారం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఎండల వేడితో అల్లాడుతున్న ప్రజలకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఎనలేని ఉపశమనాన్ని ఇచ్చింది. " కరుణించిన వరుణదేవుడు... పులకించిన పుడమి తల్లి " అన్నట్లుగా ఒక్కసారిగా వాతావరణం ప్రశాంతంగా మారడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-- ఎండల తీవ్రతకు బ్రేక్...

గత కొన్ని రోజులుగా హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ఎండలు దంచికొట్టాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో, ఉదయం 9 గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించాడు. దీనికి తోడు విపరీతమైన ఉక్కపోత తోడవ్వడంతో వృద్ధులు, చిన్నారులు, రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్న సమయాల్లో రోడ్లన్నీ జనసంచారం లేక నిర్జనంగా కనిపించాయి. ఇలాంటి ఉక్కిరిబిక్కిరి చేసే పరిస్థితుల్లో మధ్యాహ్నం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమైంది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభం కావడంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది.

-- రోడ్ల పై నిలిచిన నీరు...

ఎండ వేడికి కాకమీద ఉన్న భూగర్భం ఈ వర్షంతో శాంతించింది. పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రహదారులపైకి నీరు చేరింది.

-- వ్యవసాయ పనులకు ఊతం... రైతన్నల్లో ఆనందం..!

వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో ఈ వర్షం సమయానికి కురిసి పంటలకు ఎంతో మేలు చేకూరుస్తుందని వ్యవసాయ నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం వానకాలం పంటల కోసం నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్న తరుణంలో ఈ వర్షం కురవడంపై మండల రైతాంగం తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తోంది. ఈ సమయాన కురిసిన వాన సాగు పనులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని, నారుమళ్లకు జీవం పోస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం రాబోయే వానకాలం సాగుకు శుభసూచికమని, వ్యవసాయ పనులు వేగవంతం కావడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని స్థానిక రైతులు సంబరపడుతున్నారు.

కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాల పంపిణీ

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గురువారం నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్‌ను ఎంఈఓ శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలలు, ఎం జె పి బాయ్స్, ఎం జె పి గర్ల్స్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ లకు,పాఠశాలల వారీగా తరగతుల వారిగా సక్రమంగా పుస్తకాలను అందించి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకొంటున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ,"ప్రభుత్వ పాఠశాలలు పేదింటి పిల్లలకు చదువుకునే గొప్ప వేదిక. డిజిటల్ క్లాస్ రూములు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఇప్పుడు పూర్తి స్థాయిలో పుస్తకాలతో ప్రభుత్వం విద్యను ప్రతి పేద విద్యార్థి గడపకు తీసుకెళ్తోంది. పుస్తకం అంటే కేవలం కాగితాల కట్ట కాదు, అది ఒక బిడ్డ భవిష్యత్తుకు బాట వేసే దీపం" అని అన్నారు."తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపితే చాలు, మిగతా బాధ్యత ప్రభుత్వం, ఉపాధ్యాయులు తీసుకుంటారు. నాణ్యమైన విద్యతోనే పల్లె పిల్లలు ఐఐటీ, నీట్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో రాణించగలరు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని తమ సొంత బిడ్డలాగా చూసి, చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పాలి" అని సూచించారు.విద్యార్థులను ఉద్దేశించి"పుస్తకాలు వచ్చాయి కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరండి.రోజూ చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. రేపటి డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్ మీలోనే ఉన్నాడు. కష్టపడితే మీ కలలు తప్పకుండా నిజమవుతాయి" అని ప్రోత్సహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు నాగేంద్ర, సుభాష్, శ్రీనివాస్, కరుణ, స్వర్ణలత, సాయిలత, సిబ్బంది స్రవంతి, పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము ఎలబాక గ్రామములో నీ పెద్ద చెరువులో గురువారం 300 మంది కూలీలు పూడిక తీత పనులు చేస్తుండగా వేసవిలో వారి దాహార్తిని తీర్చేందుకు అదే గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఊట్ల దేవయ్య,ఆ గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం ఆధ్వర్యములో కూలీలకు 300 ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఐలోని,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మాడ కిషన్ రెడ్డి, మాడ శ్రీనివాస్ రెడ్డి,బండి ఐలయ్య,జీవిత,రాజు,అఖిల అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ కోటి ప్రమాద బీమా చెక్కు అందజేత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మర్రి శ్రీనివాస్ విధి నిర్వహణలో విద్యుత్ ఘాతానికి గురై దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఆయనకు ఎస్‌బీఐ (ళీతీ।) జమ్మికుంట శాఖలో"రైల్వే శాలరీ ప్యాకేజ్" ఖాతా ఉంది.ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ కరీంనగర్ రీజినల్ మేనేజర్ పద్మజారాణి, ప్యాకేజ్‌కు అనుబంధంగా ఉన్న బీమా ప్రయోజనాల కింద రూ.1 కోటి విలువైన చెక్కును శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, శ్రీనివాస్ మరణం తమ కుటుంబానికి తీరని లోటని, అయితే ఎస్‌బీఐ ద్వారా అందిన ఈ ఆర్థిక సహాయం క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కొసరి ప్రసాద్, జమ్మికుంట శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, బ్యాంకు సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తొలకరి జల్లులతో పులకరించిన పుడమి తల్లి

భానుడి భగభగల నుండి ఊరట...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: గురువారం కురిసిన తొలకరి జల్లులకు పుడమి తల్లి పులకరించింది. వేసవికాలం ప్రారంభం నుండి నేటి వరకు ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు గురువారం కురిపించిన తొలకరి జల్లులతో ప్రజలపై ప్రకృతి కరుణించింది. మధ్యాహ్నం వరకు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడంతో ఇళ్ల నుండి బయటకు రావడానికి భయపడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.తొలి వర్షంతో జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలను తడిపేసింది. వేడి గాలుల స్థానంలో చల్లటి గాలులు వేయడంతో వాతావరణం అహ్లాదకరంగా మారింది.ఈ తొలకరి జల్లులతో ప్రజలు ఎంతో ఉపశమనాన్ని పొందారు. అకాల వర్షం కాస్త ఇబ్బంది కలిగించినప్పటికీ ఎండల తీవ్రత నుండి శాశ్వత ఉపశమనం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి

రైతులకు మేలు జరగడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

నియోజకవర్గంలో 98 శాతం వడ్ల కొనుగోలు పూర్తి

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులు ఎప్పటికీ ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక లాభాలు అందించే పామాయిల్ సాగు వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సూచించారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 2, 3, 4, 5 వార్డుల గ్రామసభలు స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పంటల మార్పిడి వల్ల భూసారం పెరుగుతుందని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పామాయిల్ తోటల సాగును ప్రోత్సహించాలని కోరారు. తాను కూడా తన వ్యవసాయ భూమిలో పామాయిల్ సాగు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పామాయిల్‌తో పాటు ఆరుతడి, వాణిజ్య పంటల సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 98 శాతం వడ్ల కొనుగోలు పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. పంటల నిల్వ కోసం 1.70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థంతో గోదాముల నిర్మాణాన్ని ఎలిగేడు మండలంలో ప్రారంభించామని, త్వరలో అన్ని మండలాల్లోనూ గోదాములు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.రైతులకు ప్రభుత్వం చేస్తున్న మేలు చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. గతంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన వారే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే, పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇటీవల ఆసుపత్రి పలు అవార్డులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ రమేష్,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు

రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని రామగుండం పోలీస్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖని పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్ డిపో పరిసర ప్రాంతంలో రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు నేతృత్వంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ వాహనదారులనుద్దేశించి ప్రసంగించారు. ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ బీమా పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. త్రిబుల్ రైడింగ్ అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు వాహనదారులు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని ట్రాఫిక్ ఏసీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా రెండు శస్త్రచికిత్సలు

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్

వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సూపరింటెండెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా రెండు శస్త్రచికిత్సలు జరిగాయని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కే శ్రీధర్ తెలిపారు. గురువారం డి సి హెచ్ ఎస్ కార్యాలయము పరిధిలోని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో కల్వచర్ల గ్రామానికి చెందిన 21 సంవత్సరాల యువకుడు తీవ్రమైన కడుపునొప్పితో రాగా వైద్యులు పరీక్షించి మూత్రనాళంలో రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం నిపుణులైన వైద్యుల బృందం విజయవంతంగా డీజే స్టెంట్ అమర్చింది. అలాగే కొలనూరు గ్రామానికి చెందిన 28 సంవత్సరాల మహిళకు 2 నెలల క్రితం మూత్రనాళ సమస్య కారణంగా ఆసుపత్రిలో డీజే స్టెంట్ అమర్చగా, ఈరోజు విజయవంతంగా తొలగించారు. ఈ రెండు శస్త్రచికిత్సలలో డాక్టర్ సంతోష్ రెడ్డి యూరాలజిస్ట్, డాక్టర్ రాము జనరల్ సర్జన్, డాక్టర్ కృష్ణవేణి అనేస్తేషియా పాల్గొనగా, ఈ వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. రోగులు ఆసుపత్రిలో ఉన్న సమయంలో సానిటేషన్, వాష్ రూమ్ శుభ్రత గురించి ఎవరైనా డబ్బులు అడిగితే నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆరఎంఓని లేదా నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదించాలని, ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో వేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని, ఎవరికీ లంచం ఇవ్వరాదని ఆసుపత్రి సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

హరిపురం అండర్ బ్రిడ్జిపై అధికారుల కొత్త ప్రతిపాదన

ఓదెల, ప్రభాత వార్త:ఓదెల మండలంలోని హరిపురం గ్రామ రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్‌తో కలిసి గ్రామ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఎల్‌సీ నెం.33/ఈ వద్ద 2020 నుంచి కొనసాగుతున్న అండర్ బ్రిడ్జి పనులు పూర్తికాక ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల నివేదికల ప్రకారం ఆ ప్రాంతం అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుకూలం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో అండర్ బ్రిడ్జికి బదులుగా ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనను పరిశీలించి చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారు. దీనికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు గ్రామ సర్పంచ్ విజయ నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ జైపాల్ రెడ్డి కాసర్ల ఐలయ్య తదితరులు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు



పెద్దపల్లి వార్త



మండలంలో కొత్త ప్రీప్రైమరీ పాఠశాలలు

ఎంఈఓ ఆరేపల్లి రాజ్యయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలో మూడు ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు. మండలంలోని ఎంపీపీఎస్ (యూ/ఎం) సుల్తానాబాద్, ఎంపీపీఎస్ అశోక్‌నగర్, ఎంపీయూపీఎస్ నారాయణరావుపల్లి పాఠశాలల్లో ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు.ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10+2) లేదా సమాన విద్యార్హత ఉండాలని, ప్రారంభ బాల్య విద్య (ఈసీఈ) అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆయా పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో మొదట సంబంధిత హాబిటేషన్, అనంతరం గ్రామపంచాయతీ, ఆ తర్వాత మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యం కల్పించనున్నట్లు చెప్పారు.నోటిఫికేషన్ విడుదల తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు ఐదేళ్లు, మాజీ సైనికులకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయో సడలింపు వర్తిస్తుందని వివరించారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హతలు, ఇతర సంబంధిత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల వద్ద జూన్ 9 సాయంత్రం లోగా దరఖాస్తులు సమర్పించాలని ఎంఈఓ రాజయ్య సూచించారు.

సేంద్రియ ఎరువులతో నేల సంరక్షణ

జూలపల్లి,ప్రభాతవార్త:



వెంకట్రావుపల్లి,కాచాపూర్,కీచులాటపల్లిలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ నేల సంరక్షణ మీద రైతులు అధికంగా రసాయనిక ఎరువుల వాడడం వల్ల నేలలు చౌడు భూములుగా మారే ప్రమాదం ఉందని వాటికి బదులు సేంద్రియ ఎరువులు వినియోగించాలని,పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియ దున్నడం వల్ల నేలకి మేలు చేసే సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయని తద్వారా నేల సారవంతం అవుతుందని తెలియజేశారు.అంతేకాకుండా ఎల్ నీనో ప్రభావం వల్ల ఈ వానాకాలం సీజన్ కి వర్షాపాతం అనేది తక్కువగా నమోదైన కారణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక పప్పు దినుసు పంటలు వేసుకోవాలని సూచనలు చేశారు.రైతులు రైతు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా చేయించుకోవాలని,కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలి అంటే తప్పకుండా రైతు నమోదు ప్రక్రియ సంబంధిత ఏఈఓ దగ్గర చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామసభలు

ఓదెల, ప్రభాత వార్త:ఓదెల మండలంలోని గుండ్లపల్లి, గూడెం గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, తాగునీటి సమస్యలు, జల సంరక్షణ, ఎస్ఐఆర్, మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఎస్ఐ రమేష్,ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం చాకుంట , చిట్యాలపల్లి, చొప్పదండి, కాట్నపల్లి, పెద్దకుర్మ పల్లి,రాగంపేట గ్రామంలో రైతులకు సమావేశం జరిపి భూసార పరిరక్షణ గూర్చి వివిధ గ్రామాల సమావేశంలో భాగంగా రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు పలు సూచనలు చేయడం జరిగినది. భూసార పరిరక్షణ లో భాగంగా భూమి ఆరోగ్య కార్డుల ద్వారా నేలలో పోషక స్థితిని తెలుసుకొని సమతుల్య ఎరువుల వినియోగం చేయడం. సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం. పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపడం ద్వారా సేంద్రియ కార్బ్నన పెంపు, సూక్ష్మ పోషకాలు, జీవ ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని మెరుగుపరచడం. మట్టి పరీక్షల ఆధారంగా పంటల ఎంపిక, సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టడం గూర్చి వివరించారు. సమావేశంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్, సాయి ప్రసన్న , రమ్యజ్యోస్న, కవిత , యోగేశ్వర్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కార్యచరణ పై ప్రత్యేక గ్రామసభలు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మల్యాల మండలంలోని గుడిపేట, మద్దుట్ల, ఓబులాపూర్ గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కార్యాచరణ పై ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు, ఈ సందర్భంగా వర్షాకాలంలో ముందస్తు చర్యలు, జల సంరక్షణ, వన సంరక్షణ, పారిశుద్ధం ఘన వ్యర్థాల నిర్వహణ, వన మహోత్సవం, పర్యావరణ పరిరక్షణ, రక్షి త మంచినీరు, మహిళా సంరక్షణ, ఎల్ నో నా కారణంగా వ్యవసాయ దారులు తీసుకోవాల్సిన పంటల సాగు జాగ్రత్తలపై గ్రామ సభల్లో చర్చించి వాటి పరిష్కారానికి కార్యచరణ రూపొందించారు, గుడి పేట లో జరిగిన కార్యక్రమానికి డిఆర్డిఓ రఘు వరణ్ హాజరయ్యారు, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, ఓబులాపూర్ సర్పంచ్ గ్యాతం కుమార్, గుడిపేట సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, ఎంపీడీవో స్వాతి, ఎంపీ ఓ ఆమని, ఆర్ ఐ రాణి, వార్డు సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు,

ప్రధానిమోదీ, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు



మల్యాల/ ప్రభాతవార్త కేంద్ర క్యాబినెట్ జాతీయ రహదారులుగా రోడ్ల అభివృద్ధికి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయానికి స్వాగతిస్తూ, గురువారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద బిజెపి నాయకులు ప్రధాని మోడీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు, కేంద్రం 7597 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు ఆమోదం తెలపడం వల్ల తెలంగాణలో మోలిక సదుపాయాలతో పాటు అభివృద్ధికి స్వాగతం పలుకుతుందని , బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు, రహదారుల విస్తరణ అభివృద్ధి వల్ల తెలంగాణ మోలిక సదుపాయాలు పెరిగి ప్రజాజీవనం రవాణా సదుపాయం మెరుగుపడుతుందని అన్నారు, కరీంనగర్ నుండి జగిత్యాల ఆర్మూర్ నుండి జగిత్యాల జాతీయ రహదారికి మొత్తం 190 కిలోమీటర్ల మేర ఈ రహదారులు నాలుగు లైన్లుగా విస్తరించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడమే కాకుండా వ్యాపార పరిశ్రమలు పెట్టుబడులు ఉపాధి అవకాశాలు ప్రయాణ సమయం తగ్గి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఇటువంటి చారిత్రాత్మక అడుగు వేసిన ప్రధాని మోది కి, అభివృద్ధి కార్యక్రమాల కోసం పాటుపడిన బండి సంజయ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మండల బిజెపి శ్రేణులు పాల్గొన్నారు,

రెండు కోట్లతో పట్టణ సుందరీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



మున్సిపాలిటీ చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్లలో గుములాపూర్ ఎక్స్ రోడ్, అంబేద్కర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా, వివేకానంద చౌరస్తాలలో సుందరీకరణ పనులకు గాను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయగా. గురువారం ఆయా చౌరస్తాలలో సుందరీకరణ పనులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ చొప్పదండి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకొని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు అత్యధిక నిధులు తీసుకువచ్చి సర్వ సుందరంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరిమల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్రీనివాస్, ఒలగోత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, మొద్దం రాజేశ్వరి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తాయి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

క్రీడలు ప్రతి వ్యక్తికి మానసిక స్థైర్యాన్ని కలిగిస్తాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో గత వారం రోజులుగా బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లో గెలుపొందిన వేములవాడ జట్టుకు విన్నర్ కప్, కరీంనగర్ జట్టుకు రన్నర్ కప్ను ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమళ్ళ మానస గంగయ్య, మార్కెట్ చైర్మన్ కొత్తూరి, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, మహేష్ కొట్టే సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, నిర్వాహకులు బొడిగె వెంకటేష్, అజయ్, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, మాజీ జెడ్పిటిసి ఈప్పనపల్లి సాంబయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, హరి తో పాటు పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

మానాలలో మొక్కల నర్సరీ పరిశీలించిన డిఆర్డిఓ

మల్యాల/ ప్రభాతవార్త మల్యాల



మండలం మానాలలో పెంచుతున్న మొక్కల నర్సరీని గురువారం జగిత్యాల డి ఆర్ డి ఓ రఘువరన్ సందర్శించారు, ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న వివిధ మొక్కలను, పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు గాను మరిన్ని రకాల మొక్కలను అందుబాటులో పెంచాలని అన్నారు, కాగా గ్రామంలో నర్సరీ పెంపకం కు సంబంధించిన సామాగ్రి రక్షణకు షెడ్డు మంజూరు చేయాలని, అలాగే ఎస్సారెస్పీ ఖాళీ స్థలంలో రైతులకు సౌకర్యంగా ధాన్యం గిడ్డంగి భవనం కూడా ఏర్పాటు చేయాలని సర్పంచ్ బలమూరి పాపారావు కోరారు, గ్రామంలోకి కోతులు రాకుండా ఇప్ప, మేడి వనం ఏర్పాటుకు మొక్కలను పెంచుతున్నట్లు కూడా ఆయన తెలిపారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ ఈసీ మనోజ్ పాల్గొన్నారు,

ప్రభుత్వ భూమి ఆక్రమణ పై తహసిల్దార్ కు ఫిర్యాదు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం, బల్వంతపూర్ గ్రామ శివారులోని అత్యంత విలువ కలిగిన ప్రభుత్వ భూమి ఆక్రమణ కు గురవుతుందని బలవంతపూర్ తాజా మాజీ ఎంపిటిసి సంఘని రవి ఆరోపించారు, ఈ మేరకు గురువారం మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు,సర్వే నెంబర్ 270,274 లో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన పామాయిల్ పంట సాగు చేస్తున్నారని , కొండగట్టు సమీపంలో ఉన్న అట్టి స్థలం అత్యంత విలువైనదని, ఆక్రమణపై సర్వే విచారణ జరిపించి, ఆక్రమణల చెర నుండి ప్రభుత్వ భూమిని రక్షి ంచి హద్దులు ఏర్పాటు చేసి భూమి ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరినట్లు మాజీ ఎంపిటిసి రవి తెలిపారు,

ఆర్థిక సహాయం అందజేసిన సహకార సంఘం చైర్మన్

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడైన భూపాలపట్నం గ్రామానికి చెందిన భైరవకొండ లచ్చఇ్యటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులకు చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున 15 000 రూపాయల ఆర్థిక సహాయం గురువారం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాంపల్లి మల్లయ్య, సర్పంచ్ మడిపల్లి సంజీవ్, మంద రవి, మునిగాల చందు, సహకార సంఘం కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వేములవాడలో ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా 14, 15, 25వ వార్డుల్లో గురువారం ప్రత్యేక వార్డు సభలను నిర్వహించారు. ఈ సభలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడట్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని హితవు పలికారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణలో భాగంగా ప్రతి



ఇక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు. వార్డుల అభివృద్ధిపై స్థానికులకు పూర్తి భరోసా ఇస్తూ, వార్డు ప్రజలకు ఎలాంటి మౌళిక వసతుల సమస్యలున్నా, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల వంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే వార్డు అధికారుల దృష్టికి లేదా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని ఆదేశించారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ పడుచుకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ తదితరులున్నారు.

ఆయిల్ పామ్, సన్న వడ్ల సాగు లాభదాయం

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:

ఆయిల్ పామ్, సన్న వడ్ల సాగు లాభదాయం, ఈ పంటల సాగుపై రైతులు దృష్టి సారించి, ముందుకు రావాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు. గురువారం వేములవాడ మండలం బాలానగర్, వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఆరా తీశారు. రైతులతో పంట మార్పిడి, లాభదాయక పంటల సాగుకు ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు. వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అన్నారు. తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని నిర్వహకులను ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి పెట్టి



లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే మొక్కలు, డ్రిప్‌కు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. సన్నవడ్లు, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్‌ను సాగు చేస్తున్న రైతులకు అనుభవాలను తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

75 ఏళ్ల విద్యా వారసత్వం.. హనుమాజీపేట పీఎం శ్రీ పాఠశాల ప్రత్యేకత..

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట పీఎం శ్రీ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల నేడు ప్రభుత్వ విద్యా రంగంలో ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపిన తల్లిదండ్రులు ప్రస్తుతం ఈ పాఠశాల వైపు ఆసక్తి చూపుతున్నారు. విద్యలో నాణ్యత, క్రమశిక్షణ, ఆధునిక సౌకర్యాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలతో ఈ పాఠశాల మండలంలోనే ఆదర్శ విద్యాసంస్థగా నిలుస్తోంది.దాదాపు 75 ఏళ్ల చరిత్ర కలిగిన హనుమాజీపేట పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల తరతరాల విద్యార్థులను తీర్చిదిద్దుతూ విద్యా సేవలను అందిస్తోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ పాఠశాల విశిష్ట పాత్ర పోషిస్తూ అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చింది. ప్రస్తుతం ఆధునిక సౌకర్యాలు, ఉత్తమ బోధనతో సంప్రదాయం-సాంకేతికతల సమన్వయానికి ప్రతీకగా నిలుస్తోంది.ఇటీవల విడుదలైన 2026 ఎస్ఎస్సీ ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు 600 మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ప్రతి ఏడాది ఈ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీ బాసర (ఆర్జీయూకేటీ)లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాల విజయపథాన్ని మరింత చాటిచెబుతోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ పాఠశాల కీలక పాత్ర పోషిస్తోంది.పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఈ పాఠశాలలో డిజిటల్ టీచింగ్, స్టార్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, ప్రయోగశాలలు, విశాలమైన తరగతి గదులు, స్వచ్ఛమైన వాతావరణం, సువిశాలమైన ఆటస్థలం వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా విద్యార్థుల భద్రతతో పాటు వారి విద్యా, క్రమశిక్షణా కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు. బాలికల ఆత్మరక్షణ కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు నిర్వహిస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానించి విద్యార్థులకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు అగ్రికల్చర్, బయాలజీ, వెల్‌నెస్ అంశాల్లో ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు విద్యా విహారయాత్రలు, వనభోజనాలు, చారిత్రక, శాస్త్రీయ ప్రదేశాల సందర్శనలు నిర్వహిస్తూ పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవాన్ని కల్పిస్తున్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారికి అదనపు బోధన అందిస్తున్నారు. ప్రతి నెల విద్యా సమీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని అంచనా వేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, వనభోజనాలు, విద్యా విహారయాత్రలు, సంఘసేవ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నారు. పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు వంటి సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉంచుతున్నారు. తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని సమీక్షిస్తున్నారు. అలాగే పరిశుభ్రమైన తాగునీరు, ప్రత్యేక మరుగుదొడ్లు, పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు మరింత అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తోంది.పాఠశాలలో విద్యా కార్యక్రమాలతో పాటు బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి పండుగలు, జాతీయ పర్వదినాలను ఘనంగా నిర్వహిస్తారు.



వేములవాడ వార్త

తైక్వాండోతో మానసికోల్లాసం..!

-విద్యార్థులకు కలర్ బెల్టుల ప్రధానోత్సవం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తైక్వాండో ద్వారా విద్యార్థులకు మానసికోల్లాసం తో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని మార్గదర్శి విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరంజీవి సూచించారు. గురువారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ హై స్కూల్లో సనైస్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుకుని తైక్వాండో నేర్చుకోవడంతోపాటు బెల్టులు, సర్టిఫికెట్లు పొందడం అభినందనీయమన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా అవసరమని, వారిని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మరింతగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు వస్తారన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందని, లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు అన్నారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేలా రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో పాల్గొని ఈ ప్రాంతానికి ఖ్యాతి తీసుకురావాలన్నారు. అనంతరం 14 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ బొజ్జం మల్లేష్ యాదవ్, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి, ఎగ్జామినర్ సంతోష్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ ఎం. శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ విజయ్, కోచ్ లు దేవరాజు, శంకర్, మహేష్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

చందుర్తిలో మందుబాబుల హంగామా

-ఇబ్బందులు పడుతున్న మహిళలు

చందుర్తి / ప్రభాతవార్త:చందుర్తి మండల కేంద్రంలో మద్యం దుకాణం పక్కనే (పర్మిట్ రూం) సిట్టింగ్‌లకు అవకాశాలు ఉన్న ప్పటికీ ఖాళీ స్థలాలు మందుబాబుల అడ్డాగా మారాయి. తద్వారా ఆ పక్కనే నివాస ముంటున్న ఎస్సి కాలనీల వారికి ఇబ్బందులు ఎదురవు తున్నా యి. సాయంత్రం అయిందంటే చాలు మందు బాబులు మోటర్ సైకిళ్లు, కార్లలో వచ్చి ఖాళీ స్థలంలో పార్టీలు చేసుకోవడం, రచ్చరచ్చ చేయడం నిత్యం కొనసాగుతున్నది. దీంతో మహిళలు, యువతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం శివారు కాలనీలలో ఇది నిత్యకృత్యంగా మారిందని పలువురు వాపో తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

చందుర్తి / ప్రభాతవార్త ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశిం చారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని గురువారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా రైతులతో



మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గన్నీ సంచులు,లారీలను పంపాలని రైతులు కోరారు. గన్ని సంచులు లారీలను,పంపుతామని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పం టలు వేయాలని రైతులకు సూచిం చారు.ఆయన వెంట తాసిల్దార్ భూపతి, ఏపిఎం కళ్యాణి ఉన్నారు.

భూముల సర్వే ఆపి తమను ఆదుకోవాలి

దర్యాపూర్, కేశనపల్లి గ్రామ రైతులుఆర్డీకు వినతి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త: భూముల సర్వే వెంటనే ఆపి తమను ఆదుకోవాలని దర్యాపూర్, కేశనపల్లి గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు. గురువారం మంథని ఆర్డీఓకు ముత్తారం మండలంలోని దర్యాపూర్, కేశనపల్లి గ్రామాల రైతులు వినతిపత్రం సమర్పించారు. దర్యాపూర్ గ్రామ శివారులో ఉన్న 144, 145 సర్వే నెంబర్లలో జరుగుతున్న సర్వేను ఆపాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత 30 సంవత్సరాలుగా ఆయా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని చెప్పారు. 20, 25 సంవత్సరాల క్రితం కొంతమందికి, 10 సంవత్సరాల క్రితం మరికొంతమందికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, అయితే 10 సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టాలను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు, బావులు, కరెంటు మోటార్లు ఏర్పాటు చేసుకొని ఈ ప్రభుత్వ భూమిలోనే జీవనాధారం పొందుతున్నామని వివరించారు. ఇప్పుడు ముత్తారం



తహసీల్దార్ 100 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ కారిడార్, పార్కు నిర్మిస్తామని సర్వే చేస్తుండటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ఈ సర్వే ఆపేసి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగల్ల బక్కమ్మ, కసిఒజ్జుల శ్రీనివాస్, వైద్య వైకుంఠం, బండి పద్మ, గనవేన సతీష్ తదితరులున్నారు.

సేంద్రియ ఎరువులు వాడండి..అధిక దిగుబడులు పొందండి

-ఏవో చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త:

రైతులు తమ పంట పొలాల్లో రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించాలని ఏవో చిందం శ్రీకాంత్ రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ టి వినోద్ కుమార్ అన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా మరియు వ్యవసాయ విభాగం సంయుక్తంగా కేతి బచావో అభియాన్ నేల సంరక్షణ యాత్ర అనే కార్యక్రమంను పెద్దపెల్లి జిల్లా లోని వివిధ మండలలోని గ్రామాల్లో జూన్ 1 నుండి 30 వరకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గురువారం రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో కేతి బచావో అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకి నేల సంరక్షణ పద్ధతులను మరియు వరి కొయ్య కాల్చడం వలన జరిగే అనర్థాలను, సేంద్రీయ ఎరువుల వాడకంను, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను మరియు ఎల్ నినో ప్రభావం వలన



రైతులు ఎదుర్కోబోయే సమస్యలను సూచిస్తూ దానికి అనుగుణంగా తక్కువ నీరు అవసరమయ్యే పంటలను పండించాలని రైతులకు వారు సూచించారు. అదేవిధంగా తక్కువ వర్షపాతం నమోదయ్య సూచనలు ఉన్నట్లయితే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని తెలిపారు. వీటితోపాటు రైతులు భూసార పరీక్ష చేసుకొని నేల ఆరోగ్య కార్డు లో పంటకి సూచించిన మోతాదు మేరకు ఎరువులు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వర్నాంది సుమన్, సర్పంచ్ కన్నారిరవీందర్,పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయబుచ్చయ్య,రైతులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల ప్రచారాలపై నిషేధం

-సర్పంచ్ చిలివేరి జ్యోతి -గ్రామ పంచాయితీ ఏకగ్రీవ తీర్మానం

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రైవేటు విద్యాసంస్థల ప్రచారాలపై నిషేధం విధిస్తున్నట్లు సర్పంచ్ చిలివేరి జ్యోతి తెలిపారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచ్చుపేట గ్రామపంచాయితీకి ప్రైవేటు విద్యా సంస్థలు తమ స్కూళ్లలో ప్రవేశాల కొరకు ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించవద్దని ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు గానీ, మరి ఏ ఇతర వాహనాలు గానీ మచ్చుపేట గ్రామంలోనికి అనుమతించబడవు అని స్పష్టం చేశారు. సర్పంచ్ చిలివేరి జ్యోతి మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, సభ్యురాలు కోమల్ల సంధ్యారాణి, సభ్యులు కలివేన దేవరాజు, సభ్యులు బందారపు సాగర్, సభ్యురాలు పోలు దాసరి లత, సభ్యురాలు దుండె జ్యోతిరాణి, సభ్యురాలు మాదాసి వనజ, సభ్యులు దాంపెల్లి సారయ్య, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

నాగపెల్లి పాఠశాలలో ఇన్ స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి ఎంఈఓ ఎనగందుల కొమురయ్య



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలంలోని నాగపల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు ప్రీ ప్రైమరీ ప్రారంభించడం జరుగుతుందనీ కావున ఇన్ స్ట్రక్టర్ ,ఆయా పోస్టులకు దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య గురువారం ఒక ప్రకటన తెలిపారు.ప్రీ ప్రైమరీ పాఠశాలలో బోధించడానికి ఇన్ స్ట్రక్టర్ ఇంటర్మీడియట్ పాస్ అయిన వారికి అవకాశం కలదని ఆయాకు సెవెంత్ క్లాస్ పాస్ అయిన వారికి అవకాశం కలదని కావున ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులను జడ్పీహెచ్ఎస్ కల్వచర్ల హెడ్మాస్టర్ కు ఈనెల 9 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని వయస్సు 1844 లోపల ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాగ పెళ్లి గ్రామస్తులకు మొదటి ప్రాధాన్యత అవకాశం ఇవ్వడం జరుగుతుందని ఆ గ్రామం నుండి ఎవరు దరఖాస్తు చేసుకోకపోతే రామగిరి మండల స్థాయిలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మండలం నుండి ఏం దరఖాస్తులు రాకపోతే జిల్లా స్థాయిలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు

ముత్తారం, ప్రభాతవార్త:

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. బుధవారం ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక కర్షక స్థితిగతులు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రాలు రావడం వల్ల స్థానిక కూలీలకు పనులు దొరకడం లేదని, దీంతో వారు వ్యవసాయేతర కార్మికులుగా మారి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో జిరాంజి తీసుకురావడం వల్లే కూలీలు పనులకు వెళ్లేందుకు వెనకాడుతున్నారని చెప్పారు. రైతులకు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర దక్కడం లేదని, దీనికి తోడు డిస్కమల పేరుతో వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టి రైతులపై అదనపు భారం మోపేందుకు చూస్తున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి మండిపడ్డారు. హమాలి కార్మికులకు వెంటనే ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, పెన్షన్ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల కృష్ణణి, మాజీ ఉపసర్పంచ్ ఓదెలు, కార్మిక సంఘం ప్రతినిధి ఇందారపు ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫఐ జిల్లా అధ్యక్షుడు గొరైంకల నురేష్, హమాలి కార్మిక సంఘం నేతలు మల్లన్న, బుచ్చన్న, రమేష్, వ్యవసాయ రంగ కూలీలు దుర్గయ్య, కొమురయ్య, నరేష్ పాల్గొన్నారు.



మంథని వార్త



మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి సోదరుడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బామ్మర్ది ఎలిమిళ్ళ సమ్మయ్య గురువారం హుజురాబాద్‌లో మృతి చెందాడు. సమ్మయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల నాయకులు సందర్శించి, నివాళి అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ముత్తారం మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశిని రాజేశం, వార్డు సభ్యుడు వీరగోని అంజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య, అనవేన తిరుపతి, మారం వెంకన్న, నాయకులు గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన పోలు నురేష్ ఇటీవల మరణించగా, అతని కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బిరుదు శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అన్నారు. గురువారం చందనాపూర్‌గ్రామ పంచాయతీ కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను గ్రామ సర్పంచ్ కొండ మంజుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ – వన సంరక్షణ, మొక్కల పెంపకం – వాటి సంరక్షణ, ఓటర్ల జాబితా భద్రత మరియు సమగ్ర నిర్వహణ, వరదల నివారణ చర్యలు మరియు భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సి ఐ లింగమూర్తి, ఉప సర్పంచ్ చిగురు రజిత రామ్ చందర్, జిపిఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ మోనిక, పంచాయతీ కార్యదర్శి సునీల్, వార్డు సభ్యుల తోపాటు గ్రామస్తులు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



వరుణుడు కరుణించాలని రైతుల మొక్కులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ గొల్లపల్లి మండలంలోని లోతునూరు,బొంకూర్ గ్రామ రైతులు సంప్రదాయ పూజలు నిర్వహించారు.పంటలు కోసిన అనంతరం రైతులు తమ వ్యవసాయ పొలాల్లో నాగలిని భూమిలో పాతిపెట్టి ఉంచడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు భూతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి నాగలిని వెలికి తీసి దుక్కి దున్నడం ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా గురువారం గ్రామ రైతులు డప్పు చప్పుళ్ల మధ్య నాగలిని భూమి నుంచి తీసి భూమి పూజలు నిర్వహించి సాగు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అధిక దిగుబడులు రావాలని ప్రతి ఏటా ఈ పూజలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో లోత్తూనురు , బొంకూర్ సర్పంచ్ లు ఆకుల



సుమన్ గౌడ్, ముల్కల్ల శిరీష శ్రీనివాస్, లోత్తూనురు ఉపసర్పంచ్ ఓరగంటి మల్లేష్, రైతులు కొప్పు తిరుపతి, పెద్ద గంగారాం, గంగాధర్, భీమయ్య, శ్రీను, అప్పని వెంకటేష్, గొల్ల శ్రీను, శంకరయ్య, తిరుపతి, లక్కం లక్ష్మీనారాయణ, చిరుత వెంకటేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు,యువతీయువకులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు తీసుకుని డప్పు చప్పుళ్లు, బైండ్ల పుజారుల విన్యాసాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి నైవేద్యం సమర్పించి మేక పిల్లలను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అవారి లచ్చన్న , గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ మల్లారెడ్డి, అవారి చందు,భీమ సత్యం,సిద్ధెంకి రమేష్,ముత్యాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెగడపల్లి మండలంలోని నామపూర్, నరసింహునిపేట, అయితుపల్లి, మ్యాకవేంకాయపల్లి, నందగిరి గ్రామ పంచాయతీలలో గురువారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ మన సంరక్షణ, మొక్కల పెంపకం వన మహోత్సవం, వరద నిర్వహణ భద్రత, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వంటి ఏడు అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించి చర్చలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధం, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి భద్రత మరియు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ. ప్రేమ్ సాగర్, మండల పంచాయతీ అధికారి పి. శశికుమార్ రెడ్డి, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు , ప్రజాప్రతినిధులు, అధికారులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అవునూర్ బ్రిడ్జిపై ప్రమాదం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ప్రమాదాలను అరికట్టే స్పీడ్ బ్రేకర్ లే గురువారం రాత్రి జరిగిన ఓ ప్రమాదానికి కారణమయ్యాయి. ముస్తా బాద్ మండలం అవునూర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ లు అతి ఎత్తుగా ఉండటం వలన బ్రిడ్జిపై వస్తున్న ముస్తాబాద్ పట్టణానికి చెందిన డొక్కా ప్రవీణ్ బైక్ పైనుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే క్షతగాత్రున్ని ముస్తాబాద్ లో ని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.ఈ ప్రమాదానికి కారణము స్పీడ్ బ్రేకర్ లు ఎత్తుగా వుండటం వలన ప్రమాదం జరిగిందని తెలిపారు.ఇదే ప్రాంతంలో గతములో చాలా ప్రమాదాలు జరిగాయని అక్కడి స్థానికులు వాపోతున్నారు.వెంటనే సంబంధిత అధికారులు వెంటనే ఎత్తుగా వున్న స్పీడ్ బ్రేకర్లను చిన్నగా ఏర్పాటు చేయాలని సూచించారు.

నిలిచిన మురుగునీరు.. ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని చింతామణి చెరువు సమీపాన గల ప్రభుత్వ స్థలంలో ఇటీవల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తాత్కాలికంగా నిర్మించిన మురుగు కాలువలో నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్లో భాగంగా గతంలో ఉన్న శాశ్వత కాల్వను తొలగించారు. పనులు పూర్తయ్యాక తాత్కాలికంగా మురికి కాల్వను ఏర్పాటు చేశారు. కాగా తాత్కాలిక మురికి కాలువలో నీరు నిలుచుండడంతో చుట్టుపక్కన నివాసముంటున్న వారు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాల్వ సమీపన లైబ్రరీ, జిమ్, ఎస్సీ హాస్టల్ భవనం ఉండడంతో చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్లో శాశ్వత మురికి కాలువను తొలగించి, పనులు పూర్తయ్యాక, తిరిగి మురికి కాలువను నిర్మించకపోవడంతో,సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కొద్దిరోజుల క్రితం స్థానికులు కలెక్టర్ కు ఫిర్యాదు సైతం చేసినట్టు తెలిసింది.

గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:సంకష్టహర చతుర్థి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవ స్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో గురు వారం స్వామివారికి అభిషేకం నిర్వహిం చారు. ఉదయం వేళలో అర్చకులు,వేద



పండితులు గణేశుడికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి దేవాలయం తో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు

ధర్మపురి వార్త

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో మంజూరు అయిన 15 లక్షల 58 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ , ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ తో కలిసి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్,వార్డు సభ్యులు పోగుల సమత తిరుపతి, పెద్దణవేని శంకర్,కోడిమ్యాల రాజన్న, తాడెపు లింగన్న, మసర్తి నర్సయ్య, నగునూరి వెంకన్న, పోగుల చిలుకయ్య,తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక పాఠశాలలో దరఖాస్తులు ఆహ్వానం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, గంగాపూర్, షకల్ల, వెలుగొండ గ్రామాలకు మంజూరైన పూర్వ ప్రాథమిక పాఠశాలలో బోధకులు, ఆయాల నియామకానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. బోదకులు గా పని చేయుటకు ఇంటర్మీడియట్ లేదా తత్సమానం , పూర్వ ప్రాథమిక లేదా ప్రాథమిక విద్యా కోర్సు చేసినవారికి, మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని పేర్కొన్నారు. ఆయాగా పని చేయుటకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. నోటిఫికేషన్ నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వారు అర్హులని స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.దరఖాస్తులు సంబదిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో ఈనెల 6 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని సూచించారు. దరఖాస్తు పత్రాలు, ఇతర వివరాలకు బుగ్గారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో సంప్రదించగలరని ప్రకటనలో కోరారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-సర్పంచ్ బలరాం రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతాన్ని సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో మద్దులపల్లి గ్రామంలో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెల్మా బాలరాం రెడ్డి ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా గ్రామాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన



- ప్రత్యేక వార్డుల సభలు ప్రారంభం
- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక వార్డుల సభలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు నగరంలోని వివిధ డివిజన్లలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు రేకుర్తి ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో 14 నుంచి 25, 46, 47, 48 డివిజన్లకు సంబంధించిన ప్రత్యేక వార్డుల సభ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, మౌలిక సదుపాయాల మెరుగుదలపై విస్తృతంగా చర్చించారు. సభలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య విభాగాల అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. యూఐడీఎఫ్ పథకం కింద రూ.15 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, సాధారణ నిధులతో కొనసాగుతున్న రూ.5 కోట్ల పనులు, వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, రోడ్ల మరమ్మతులపై ప్రజలకు సమాచారం అందించారు. అలాగే 15 డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణం, మరమ్మతు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను తీసుకెళ్లడం, స్థానిక సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని అన్నారు. డివిజన్ల వారీగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని సూచించారు. నగర పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. పెన్షన్ లబ్ధిదారులు ఫోటో ఐడెంటిఫికేషన్ కేవైసీ పూర్తి చేసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి తొలగించాలని సూచించారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 99 రోజుల కార్యాచరణలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పెన్షన్ కేవైసీ, జనగణన కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద రూ.80 కోట్లతో డంప్‌యార్డు ప్రక్షాళన చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్వచ్ఛ కరీంనగర్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం హరితోత్సవంలో భాగంగా రేకుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అధికారులు, కార్పొరేటర్లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. సభలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల గుర్తింపు, తవ్వకాలపై క్షేత్రస్థాయి అధ్యయనాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇసుక రీచ్‌ల గుర్తింపు, తవ్వకాలపై క్షేత్రస్థాయి అధ్యయనాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. జిల్లాలో ఇసుక నిల్వ ప్రాంతాల గుర్తింపు, భూగర్భ జల శాఖ సాధ్యాసాధ్యాల నివేదికలు, స్థానిక అవసరాలు , ప్రభుత్వ పనుల కోసం ఇసుక అందుబాటుపై జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ (డీ.ఎల్.ఎస్.సీ) సమావేశం గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఇసుక రీచ్‌లు అందుబాటులో లేవని, వర్షాకాలం అనంతరం పరిస్థితులను సమీక్షించి ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భూగర్భ జల శాఖ ద్వారా సమగ్ర అధ్యయనాలు నిర్వహించి భవిష్యత్తులో ఇసుక తవ్వకాలకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బలహీన వర్గాల గృహ నిర్మాణాల కోసం మినహా ప్రతి ఇసుక లావాదేవీ ఆన్‌లైన్ విధానంలోనే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా, విక్రయాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధర్మపురి మండల పరిధిలో గోదావరి నదిలో ప్రస్తుతం అధికారికంగా ఎటువంటి ఇసుక తవ్వకాల అనుమతులు లేవని కలెక్టర్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా జరగకుండా రెవెన్యూ, పోలీసు, గనుల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే సమయంలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనువైన ఇసుక నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇబ్రహీంపట్నం నుంచి గోదావరి నది పరిధిలో అనువైన ఇసుక రీచ్‌లను గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ గనుల అభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ)కు అప్పగించే ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో భూగర్భ జల శాఖ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదికలను కమిటీ పరిశీలించింది. పెద్దవాగు, గోదావరి నదిలో గుర్తించిన ఇసుక నిల్వ ప్రాంతాలపై సంబంధిత శాఖల అధికారులు నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సమీక్షించింది. భూగర్భ జల శాఖ నివేదికల ప్రకారం కొన్ని ప్రాంతాలు ప్రస్తుతం ఇసుక తవ్వకాలకు అనుకూలంగా లేవని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుసూదన్, జి. నర్సింహారావు, దివాకర్ రెడ్డి, జిల్లా భూగర్భ జల అధికారి శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఈ. మురళి, గనులు మరియు భూగర్భశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసూళ్ల పర్వం

-టీసీల పేరిట డబ్బుల వసూళ్లు

-మూడు వందలు చెల్లిస్తేనే విద్యార్థికి టిసి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రైవేట్ పాఠశాలకు తీసిపోని విధంగా ఉంది ప్రభుత్వ పాఠశాలల దందుకోలు. నిబంధనలకు విరుద్ధంగా పదవ తరగతి విద్యార్థులకు టీసీలు ఇచ్చే విషయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో విద్యార్థికి టీసి ఇవ్వడానికి రూ. 300 వసూళ్లు చేస్తున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారము టిసిలు తీసుకోవడానికి వెళ్లిన విద్యార్థుల నుండి ఒక్కొక్క విద్యార్థి నుండి డొనేషన్ పేరిట డబ్బులు వసూలు చేశారు. టిసి లు ఇవ్వడానికి డబ్బులు ఇవ్వడం ఎందుకని అక్కడికి వెళ్లిన వారు ప్రశ్నించగా పాఠశాల అభివృద్ధికి డొనేషన్ వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు. చాలా ఏండ్లుగా ఇదే తంతు



కొనసాగుతుందని ఇదేమి కొత్త కాదని టీసీలు ఇస్తున్న అటెండర్ చెప్పడం ఇక్కడ గమనార్హం. స్కావెంజర్ కు చెల్లించాల్సిన జీత భత్యాలు విద్యార్థుల నుండే తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రవేట్ పాఠశాలల తరహాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు డబ్బులు వసూలు చేయడం ఏమిటని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

మండల విద్యాధికారి వివరణ

విషయమై మండల విద్యాధికారి గంగారాం ను ఫోన్ ద్వారా వివరణ కోరగా టీసీలకు డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ఒక్కొక్క టీసీ పేరిట వంద రూపాయలు వసూలు చేయవచ్చని తెలిపారు. వసూలు చేసిన డబ్బులతో టి సి బుక్ ప్రింటింగ్ చాలన్ చెల్లింపు మరియు వాటిని తీసుకురావడానికి రెండుసార్లు తిరగడానికి అయ్యే ఖర్చులకు సరిపోతుందన్నారు.

చెరువును తోడేసి ఇటుక బట్టీలకు మట్టి తరలింపు

- కన్నాల చెరువును నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టి
- చోద్యం చూస్తున్న అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన చెరువు నుండి అక్రమార్కులు అర్ధరాత్రి జెసిబిలతో మట్టిని తోడి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులు యదేచ్ఛగా చెరువును తవ్వుతూ మట్టిని సమీపంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజాము వరకు జెసిబిలతో బాటంగా మట్టిని తవ్వుతూ ఇటుక బట్టీలకు మట్టిని చేరవేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇటుక బట్టీల యజమానులతో అధికారులు కుమ్మక్కై కన్నాల చెరువు మట్టిని తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇష్టరీతిలో చెరువులో మట్టి తోడడంతో వర్షాకాలంలో ప్రమాదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కన్నాల చెరువు నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టిని నిలుపుదల చేస్తూ అక్రమంగా మట్టిని తరలించిన ఇటుక బట్టి నిర్వాహకుల పైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాలలో ప్రత్యేక వార్డు సభలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ మెప్మా హాల్, మున్సిపల్ కార్యాలయం మరియు లింగంపేట ప్రాంతాలలో 21,22, 38, 39, 13 వార్డుల వార్డు సభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభలలో వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్ సంచయ్ - జల్ భాగీదారి కార్యక్రమం, సాఫ్ మ్యాపింగ్, తాగునీటి సరఫరా, డ్రైనేజీల శుభ్రత, రోడ్ల మరియు వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య చర్యలు, హరితహారం కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా సమర్థవంతమైన చర్యలు చేపడుతోందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధం, డ్రైనేజీల నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు సిరికొండ పద్మ సింగరావు, అరవ లక్ష్మీ, పిట్ట ధర్మరాజు, బొలుసాని శ్రీనివాస్, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు సూచనలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన గ్రామసభల్లో పోలీసు అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామసభల్లో పోలీస్ అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, సంబంధించిన పలు అంశాలను వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా ప్రచారం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, నిరక్ష్యపు డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు.అదేవిధంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఫేక్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.మహిళలు, చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై వేధింపుల నివారణ, ప్రజా ఆస్తుల పరిరక్షణ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు అంగన్వాడీ కేంద్రాలు

సర్పంచ్ కన్నూరి రవీందర్

రామగిరి ప్రభాతవార్త



చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు అంగన్వాడి కేంద్రాలనిబుధవారం పేట (రామయ్య పల్లి) సర్పంచ్ కన్నూరి రవీందర్ అన్నారు. గురువారం రామగిరి మండలం, బుధవారం పేట గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ రవీందర్ ఉప సర్పంచ్ బుద్దార్తి విజయ బుచ్చయ్య హాజరై అంగన్వాడి చిన్నారులకు స్కూల్ యూనిఫామ్ లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ లు మరియు బాలింతలకు చిన్నారులకు పోషకారంగా బాలామృతం ,గుడ్లు, పాలు అందించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలతో పాటు తల్లుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, జ్యోతి, ఏఎన్ మ్ శ్యామల, భారతి, వార్డు సభ్యులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భారీ వరం

జాతీయ రహదారుల విస్తరణతో ఉత్తర తెలంగాణకు కొత్త ఊపు

ఎంపీ అరవింద్ అన్న కృషితో రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు

భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరో కీలక నిర్ణయం తీసుకుందని భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ బాధ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు.ఆర్మూర్- జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారి మరియు జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆమె వెల్లడించారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల ద్వారా ఉత్తర తెలంగాణలో రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని తెలిపారు. ఇందుకు కృషిచేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ రహదారుల విస్తరణతో జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు రవాణా సమయం తగ్గుతుందని ఆమె అన్నారు. రైతులు తమ పంటలను మార్కెట్లకు త్వరగా తరలించే అవకాశం కలుగుతుందని, వ్యాపార కార్యకలాపాలు వేగవంతమవుతాయని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మెరుగుపడటంతో ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతోందని చెప్పారు.రహదారుల విస్తరణతో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పెరిగి యువతకు ఉపాధి లభిస్తుందని, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి ప్రాంతానికి సమాన అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు చేపడుతోందని డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. ఈ జాతీయ రహదారుల విస్తరణ తెలంగాణ ఆర్థిక ప్రగతికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

ప్రజాపాలన - ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం



జూలపల్లి,ప్రభాతవార్త:ప్రస్తుత విద్యా సంవత్సరానికి జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామం ఎంపిపిఎస్ పెద్దాపూర్, కాచాపూర్ గ్రామం ఎంపి యుపిఎస్ కాచాపూర్ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవవేతనంతో ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్లు,ఆయాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి కే. సరస్వతి తెలిపారు.అభ్యర్థులు 12వతరగతి,దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ప్రారంభబాల్యవిద్య,ప్రాథమిక బోధనలో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆయాపోస్టులకు కనీసం 7వతరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు.ఎంపిక లో అభ్యర్థులకు సంబంధించిన ప్రీ ప్రైమరీ పాఠశాలఉన్న అవాసం,అదే గ్రామపంచాయతీ,మండలం,జిల్లాక్రమంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు.నోటిఫికేషన్ నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 44 ఏళ్ల మధ్యన ఉండాలని ఆమె తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు,మాజీసైనికులకు మూడేళ్లు,దివ్యాంగులకు పదేళ్ల వయోసడలింపు ఉంటుందన్నారు. ఈ నెల 9వ తేది లోగ దరఖాస్తులు అందించాలని జూలపల్లి ఎంఈఓ పేర్కొన్నారు.

బీర్ పూర్ మండలంలో ముందస్తు ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభలు..

పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లత, మండల ప్రత్యేక అధికారి ప్రకాష్

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం నాడు ప్రత్యేక గ్రామ సభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. మండలంలోని బీర్పూర్, నరసింహులపల్లి, తుంగూరు, కండెనకుంట గ్రామాలలో ఈ సభలను నిర్వహించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు, ప్రజా రక్షణ ధ్యేయంగా ఈ సమావేశాలు సాగాయి.తుంగూరు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు జిల్లా అడిషనల్ కలెక్టర్ లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బీర్పూర్ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి బి. ప్రకాష్, జిల్లా పశువైద్య అధికారి పాల్గొని స్థానిక ప్రజలకు, రైతులకు దిశా నిర్దేశం చేశారు.వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు పారిశుధ్య చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ పరిస్థితులను తట్టుకునేందుకు, రైతులు సాంప్రదాయ పంటలకు భిన్నంగా లాభదాయకమైన పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని అధికారులు సూచించారు.గ్రామాల్లో చెత్తాచెదారం పారబోయకుండా, స్వచ్ఛతను పాటించేలా ఖిసాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ఖి నిబంధనల గురించి వివరించారు.ప్రయాణాల్లో ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు ఖిఅరైవ్ అలైవ్ఖి (సురక్షిత ప్రయాణం సురక్షిత చేరిక) పై అవగాహన కల్పించారు.ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సమాజంలో మహిళల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ ప్రత్యేక గ్రామ సభల కార్యక్రమాలలో ఎంపీడీవో భీమేష్ ఎంపీవో మధుసూదన్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్మెన్ సతీష్ , సత్యనారాయణ వ్యవసాయ అధికారులు,తిరుపతి,శిరీష, వినోద్ మరియు అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు హరీష్, రాజగోపాల్ రావు, సృజన సుషీన్, నరసయ్య మరియు పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గిస్తేనే నేల సహజత్వం

మండల వ్యవసాయ అధికారి అనూష

రైతులకు అవగాహన కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:



రసాయన ఎరువులు తగ్గిస్తేనే నేల సహజత్వం కాపాడుకోవచ్చని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. గురువారం ముత్తారం మండలంలోని ధర్యాపూర్ గ్రామంలో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించేందుకు, మితిమీరుతున్న పురుగు మందుల వాడకంతో కలిగే అనర్థాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మోతాదు మేరకే ఎరువులు వినియోగించి నేల యొక్క సహజత్వం కోల్పోకుండా కాపాడుకోవాలని, పురుగుమందు అవశేషాలు లేని దిగుబడిన సాధించాలని సూచించారు. సాగులో సాంకేతిక వినియోగం, నకిలీ ఎరువులు పురుగు మందులకు అడ్డుకట్ట వంటి అంశాలను రైతులకు వివరించారు. రాబోయే వర్షాకాలంలో ఎల్నినో తుఫాను ఎఫెక్ట్ వలన రైతులందరూ కూడా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. నీటి వసతి ఉన్న రైతులు వరిలో స్వల్పకాలిక రకాలకు మొగ్గు చూపాలని తెలిపారు. రైతులు రసాయన మందుల వాడకం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీకే రామగిరి శాస్త్రవేత్త నవ్య, మండల వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్, సర్పంచ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.